జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :137 | పేజీలు 8 వెల : 5 | ఫిబ్రవరి 01 శనివారం 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్



సమావేశాలకు ప్రతిపక్షాలు సహకరించాలి

మీడియాతో ప్రధాని మోడీ ఆకాంక్ష

2లో..

## నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు



2లో..

## ఏపీకి ప్రత్యేక హెూదాపై ప్రశ్నించాలి

హెూదా ఇవ్వకపోతే కేంద్రానికి మద్దతు ఉపసంహరించుకోవాలి : షర్మిల



2లో..

## తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు



ఆర్జిత సేవలు, విఐపి దర్శనాలు రద్దు

టిటిడి పాలకమండి నిర్ణయం

2లో..

# ఎమ్మెల్సీ కోడ్ ముగిశాక డిఎస్సీ నోటిఫికేషన్



**టీచర్ల బదిలీలపై ట్రాన్స్‌ఫన్ యాక్ట్ తీసుకొస్తాం**

**జగన్ ఫీజు బకాయిలు 3వేల కోట్లు పెట్టారు**

**విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి**

**అమరావతి**: రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. మార్చిలో పక్రియ ప్రారంభించి విద్యాసంవత్సరం ప్రారంభంలోనే టీచర్ల భర్తీ పూర్తి చేస్తామన్నారు. ఈ మేరకు డీఎస్సీ నోటిఫికేషన్‌పై మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో లోకేష్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ, నవ్యాంధ్రలోనూ 80 శాతంపైగా టీచర్ల నియామకం చేసింది తెలుగుదేశం ప్రభుత్వమే అని చెప్పుకొచ్చారు. ఉపాధ్యాయ సంఘాలతో నిత్యం సంప్రదింపులు జరుపుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛ కల్పిస్తున్నామన్నారు. ప్రభుత్వం తీసుకునే ప్రతీ నిర్ణయంలోనూ టీచర్ల అభిప్రాయ సేకరణ ఉంటోందన్నారు. ప్రతీ శుక్రవారం కమిషనర్ ఉపాధ్యాయులకు వారి సమస్యలపై అందుబాటులో ఉంటున్నారని.. తాను కలుస్తున్నట్లు తెలిపారు. టీచర్ల బదిలీ పారదర్శకంగా ఉండేందుకు ట్రాన్స్ఫర్ యాక్ట్ తీసుకొస్తున్నామన్నారు. విద్యా వ్యవస్థ అంటే అనాలోచిత నిర్ణయాలు తీసుకునే వ్యవస్థ కాదని నిరూపిస్తున్నామని.. అందులో భాగస్వామ్యులైన వారందరితో చర్చించాకే నిర్ణయం తీసుకుంటూ ప్రజాస్వామ్య విలువలు చాటుతున్నామని మంత్రి వెల్లడించారు. జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు 3 వేల కోట్లు పెట్టి దిగిపోయారని విమర్శించారు. 'మేము మా విడతగా రూ.800 కోట్లు చెల్లింపులు చేశాం. జగన్ పెట్టిన జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై వైసీపీ నేతలు ఆందోళనలు చేయటం విడ్డూరంగా ఉంది' అని మండిపడ్డారు. జగన్ రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు, పెండింగ్ బిల్లులు, ఉద్యోగుల బకాయిలు అన్నీ తామే తీరుస్తున్నామన్నారు. అలాగే జగన్ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు తీర్చేది కూడా తామే అని స్పష్టం చేశారు. విద్యా వ్యవస్థలో విద్యార్థులు, ఉపాధ్యాయుల వివరాలను వైసీపీ ప్రభుత్వం గందరగోళం చేసిందని వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల సంఖ్య ఖచ్చితత్వాన్ని తెలుసుకునేందుకు ఆపార్ కార్డ్ విధానం తెస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ ఔట్స్ నివారణకు ప్రత్యేక వ్యవస్థ తీసుకొస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. నాయకులు, పార్టీ శ్రేణులు ఎదుగుదల కోసం ఒకే పదవిలో మూడు సార్లు కంటే ఎక్కువ ఉండకూడదనే ప్రతిపాదన తెచ్చానన్నారు. దీనిపై విస్తృత చర్చ తర్వాత పార్టీ నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. గ్రామ స్థాయి నాయకుడు మండల స్థాయికి, మండలి స్థాయి వాళ్లు నియోజకవర్గ స్థాయికి, అక్కడి నుంచి జిల్లా స్థాయికి ఎదిగేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందన్నారు. తెలుగుదేశం సంస్థాగత నిర్మాణం ఎంతో గొప్పదని చెప్పుకొచ్చారు. అధినేత మినహా ఈ విధానం తనతో సహా అందరికీ వర్తింప చేస్తేనే కొత్తతరం రాజకీయాల్లోకి వస్తుందన్నారు. 40 ఏళ్లుగా పార్టీ పటిష్ఠంగా పనిచేస్తోందంటే అందుకు

కారణం ఎన్టీఆర్ వేసిన బలమైన పునాదే అని అన్నారు. ఇదిలావుంటే పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో పోలీసుల అత్యుత్సాహంపై నారా లోకేష్ అసహనం వ్యక్తం చేశారు.

# తాను కొడితే మామూలుగా ఉండదు



- గట్టిగా కొట్టడం తనకు అలవాటు
- కాంగ్రెస్ ఏడాది పాలనలోనే రాష్ట్రం దివాళా
- అప్పుడే కరెంట్ కోతలు..నీటి సమస్యలు
- ప్రాజెక్టులను పూర్తిగా పండబెట్టారు
- గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారు
- కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారు
- నేను చెప్పినా వినకుండా కాంగ్రెస్‌కు ఓటేసి అనుభవిస్తున్నారు

జహీరాబాద్ బిఆర్ఎస్ నేతల భేటీలో కెసిఆర్ ఘాటు వ్యాఖ్యలు

2లో..

# తెలంగాణను అప్పులకుప్పగా చేసిన ఘనుడు

## చెల్లని వేయినోటు కెసిఆర్



- పదేళ్లలో 7లక్షల కోట్లు అప్ప చేసి..దనిక రాష్ట్రమని అబద్దాలు
- ఫామ్‌హౌజ్ జీవితంతో ప్రజలకు సంబంధాలు తెగిపోయాయి
- ఎవరేం చేశారో లెక్కలు చెప్పడానికి నేను సిద్ధం
- అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతా..ఎవరేం చేశారో తేలుద్దాం
- టిక్‌టాక్ లైకులతో సంబరపడి పోతున్న కెసిఆర్
- మొగిలిగిద్ద సభలో నిప్పులు చెరిగిన సిఎం రేవంత్ రెడ్డి

మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని అన్నారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి లెక్కలు చెబుతారని నమ్ముతుంటే, ఆయన ఫామ్‌హౌస్‌లో ఉండి సోది మాట్లాడటం కాదు, నిజం చెప్పాలి. అసెంబ్లీకి రమ్మని, రైతులకు ఎన్ని రుణమాఫీలు చేశామో అసెంబ్లీ ముందు వివరంగా చెప్పాలని అన్నారు. కేసీఆర్ కు చిత్తశుద్ధి ఉంటే, అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి.

**రంగారెడ్డి:** ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రపై ఏడు లక్షల కోట్లు అప్పు పెట్టిన కెసిఆర్, చెల్లని వేయిరూపాయిల నోటు లాంటి వాడని సీఎం రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్ రద్దయిన వెయ్యి నోటు లాంటి వారు.. ఆయనకు విలువలేదు. ఫామ్‌హౌస్‌లో ఉన్న ఆయనకు ప్రజలతో సంబంధాలు తెగిపోయినట్లున్నాయి. ఇప్పుడు మెదడు కూడా సరిగా పనిచేయడం లేదని ఘాటు విమర్శలు చేశారు. ప్రజలు తిరస్కరించినా భారాస మారలేదు. రంగారెడ్డి జిల్లా మొగిలిగిద్ద లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా జరిగిన సభలో సీఎం ప్రసంగించారు. గట్టిగా కట్టె పట్టుకుని నిలబడలేడు...గంభీరంగా గమనిస్తున్నారట..ఆయన కొడుకును, అల్లుడిని అచ్చోసిన ఆంబోతుల్లా వదిలారు...అంటూ ఘాటు విమర్శలు చేశారు. రూ.7లక్షల కోట్లు అప్పు చేసి 2023లో మాకు అప్పగించారు. గత ప్రభుత్వం రూ.18వేల కోట్లే రుణమాఫీ చేసింది. గత ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. మేం అధికారంలోకి వచ్చిన 60 రోజుల్లోనే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేశాం. రుణమాఫీ చేయలేదంటున్న కేసీఆర్ అసెంబ్లీకి వస్తే లెక్కలు చెబుతాం. ఫామ్‌హౌస్‌లో ఉండి సోది చెప్పటం కాదు.. అసెంబ్లీకి రండి.. లెక్కలు చెబుతాం. ఏ గ్రామంలో ఏ రైతుకు ఎంత రుణమాఫీ చేశామో శాసనసభలో పెడతాం. కేసీఆర్‌కు చిత్తశుద్ధి, నిజాయతీ ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి. రైతు భరోసా ఎగ్గొడతారని కేసీఆర్ చెబుతున్నారు. మీలాగా మాట తప్పే వ్యక్తిని కాదు. దళితులకు 3 ఎకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు అని అనేక హామీలు ఇచ్చి మాట తప్పిన చరిత్ర కేసీఆర్‌ది. పదేళ్లు పాలించి ప్రజల దగ్గరకు వెళ్తే పార్లమెంట్ ఎన్నికల్లో డిపాజిట్లు కోల్పోయారు. పాలమూరు ప్రాజెక్టులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చి.. ఇక్కడి ప్రాజెక్టులను పండబెట్టారని విమర్శలు గుప్పించారు. భారాస పదేళ్లలో ఇవ్వలేని ఉద్యోగాలను ఏడాదిలో ఇచ్చాం. సోషల్ మీడియాలో నాకంటే ఎక్కువ లైక్‌లు వచ్చాయంటు న్నారు. కేంద్రమంత్రి, సీఎంగా చేసిన కేసీఆర్ సోషల్ మీడియాలో లైక్‌లు చూసి సంబరపడుతున్నారు.



2లో..

## పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే

- దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని అంచనా
- ఆర్థిక పరిస్థితులు మరింత మందకొడిగా ఉండే అవకాశం
- తయారీరంగంలో మందగమనం..
- కార్పోరేట్ పెట్టుబడుల్లో తగ్గుదల
- రబీపంటల దిగుబడిపైనే ఆర్థిక ఊతం ఆధారపడేలా పరిస్థితులు

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

- సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతతో ఆదర్శం
- వికసిత భారత్ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం
- మూడో టర్మ్‌లో ..మూడురెట్ల వేగంతో అభివృద్ధి
- బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం
- స్వయంసమృద్ధి, స్వావలంబన దిశగా దేశం పురోగతి
- 370 ఆర్టికల్ రద్దుతో కాశ్మీర్‌లో ప్రశాంత పరిస్థితులు

25 కోట్ల మందిని దారిద్ర్యం నుంచి బయటకు తీసుకొచ్చాం 3కోట్ల మంది పేదలకు ఇల్లు నిర్మించబోతున్నాం కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్' ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాట ఘటన విచారకరం పార్లమెంట్ ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగం

న్యూఢిల్లీ: సామాజిక, ఆర్థిక, రాజకీయ సుస్థిరతలో ఈ ప్రపంచానికి భారత్ ఆదర్శంగా నిలిచిందని, మన ముందున్న ఏకైక లక్ష్యం.. 'వికసిత్ భారత్' నిర్మాణమే..అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ప్రపంచంలోనే భారత్‌ను మూడో ఆర్థిక శక్తిగా నిలపనున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే తమ ఉద్దేశమని చెప్పారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం సందర్భంగా ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ముర్ము ప్రసంగించారు. భారత సామాజిక చేతనకు మహాకుంభమేళా నిదర్శంగా నిలుస్తోందన్నారు. దేశాభివృద్ధి కోసం వేగంగా నిర్ణయాలు తీసుకుంటున్నట్లు చెప్పారు. తమ ప్రభుత్వ మూడో టర్మ్‌లో మూడు రెట్ల వేగంతో అభివృద్ధి సాగుతోందని రాష్ట్రపతి తెలిపారు. ఆరంభంలో ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో జరిగిన తొక్కిసలాట ఘటనపై రాష్ట్రపతి విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. ఇటీవలే తుదిశ్వాస విడిచిన



మిగతా 2లో

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## తిరుమలలో 4న రథసప్తమికి భారీగా ఏర్పాట్లు

తిరుమల: రథసప్తమిని పురస్కరించుకుని రెండు లక్షల మంది వస్తారని అంచనా వేశామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు అన్నారు. రథసప్తమి నాడు ఆర్జిత సేవలు, ప్రివిలేజ్ దర్శనాలు రద్దు చేశామన్నారు. టైం స్లాట్ టికెట్స్‌ను ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు రద్దు చేశామని తెలిపారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం కలిగిన భక్తులకు నిర్ణీత సమయంలో దర్శన భాగ్యం కల్పిస్తామని చెప్పారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన టీటీడీ పాలకమండలి శుక్రవారం సమావేశమైంది. రథసప్తమిని పురస్కరించు కుని ఏర్పట్లపై టీటీడీ పాలకమండలి సమావేశం నిర్వహించింది. రథసప్తమి ఏర్పాట్లపై సభ్యులు, అధికారులతో సమావేశంలో చర్చించారు. భక్తులకు కల్పించాల్సిన సదుపాయాలు, సౌకర్యాలపై అధికారులకు టీటీడీ చైర్మన్ పలు సూచనలు చేశారు. సమావేశం అనంతరం బీఆర్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఫిబ్రవరి 4వ తేదీ జరగనున్న రథసప్తమి ఏర్పాట్లపై పాలకమండలి సమావేశం నిర్వహించి నట్లు తెలిపారు. సప్త వాహనాలపై శ్రీవారు తిరుమాడ వీధుల్లో ఊరేగి దర్శన భాగ్యం ఇస్తారని అన్నారు. రథసప్తమి నాడు ఉదయం 6:44 గంటలకు సూర్యోదయ గడియలు రానున్నాయని.. ఈ ఘడియల్లో స్వామి వారిని సూర్య కిరణాలు తాకుతాయని చెప్పారు. రథసప్తమి సందర్భంగా 1250 మంది పోలీసులు, 1000 మంది విజిలెన్స్ సిబ్బందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫుార్కింగ్, అగ్నిప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాలరీలలో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. చక్రస్నాన సమయంలో పుష్కరిణిలో గజ ఈతగాళ్లను నియమించామని వెల్లడించారు. గ్యాలరీలలో వేచి ఉన్న భక్తులకు నిరంతరాయంగా అన్నపానీయాలు వితరణ చేస్తామన్నారు. ఆలయ మాడ విధుల్లో చలవపందిళ్లు ఏర్పాటు చేశామని.. 8 లక్షల లడ్డూలు భక్తుల సౌకర్యార్థం అందుబాటులో పెడుతామన్నారు. తిరుమలను విద్యుత్, పుష్పాలంకరణతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతామని టీటీడీ పాలకమండలి చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు.

# తాను కొడితే మామూలుగా ఉండదు

**గజ్వేల్:** తాను కొడితే మామూలుగా ఉండదని.. గట్టిగా కొట్టడం తన అలవాటని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. ఈ మేరకు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌లో బిఆర్ఎస్ నేతల సమావేశంలో
బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. జహీరాబాద్ బీఆర్ఎస్
నియోజకవర్గ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నానని అన్నారు. తాను ఎన్నో ప్రభుత్వాలను చూశానని.. ఇలాంటి ప్రభుత్వాన్ని మాత్రం చూడలేదన్నారు. ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చిందని, కాంగ్రెస్ వాళ్లు కనబడితే జనాలు కొట్టేలా ఉన్నారన్నారు. తాను చెప్పినా ప్రజలు వినలేదని.. అత్యాశకు పోయి కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. రైతుబంధుకు రాం రాం.. దళితబంధుకు జై భీం చెబుతారని తాను ఎన్నికల సమయంలోనే చెప్పానని గుర్తు చేశారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెట్టారన్నారు. ఇప్పుడే మన ప్రభుత్వం రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే కావాలని ఓట్లు వేశారన్నారు. కాంగ్రెస్ పాలకులు రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాళా తీయించారని ఆరోపించారు. గురుకులాల్లో చదువు అగమ్యగోచరమైందని.. పురుగుల అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. తులం బంగారానికి ఆశపడి కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. రాబోయే



రోజుల్లో విజయం మనదేనన్నారు. మన విజయం తెలంగాణ ప్రజల విజయం కావాలన్నారు. ప్రత్యక్ష పోరాటాలకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పోరాటం చేస్తే తప్ప ఈ ప్రభుత్వం దిగిరాదన్నారు. ఫిబ్రవరి నెలాఖరులో భారీ సభ పెడుతామని.. బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని కోరారు. కాంగ్రెస్ పాలనలో భూముల ధరలు అమాంతం పడిపోయాయని.. రాష్ట్రంలో ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయాయని మండిపడ్డారు. సంగమేశ్వర, బసవేశ్వర, కాళేశ్వరం ప్రాజెక్టులను ఎండబెడుతున్నారంటూ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మబ్బులు ఇప్పుడే తొలగిపోయి నిజాలు బయటకు వస్తున్నాయన్నారు. మంచేదో చెడు ఏదో ప్రజలకు తెలుస్తుందన్నారు. మాట్లాడితే ఫామ్ హౌస్.. ఫామ్ హౌస్ అని బద్నాం చేస్తున్నారన్న కేసీఆర్.. ఫామ్ హౌస్‌లో పంటలు తప్ప ఏముంటాయని ప్రశ్నించారు. ఓట్ల కోసం కాంగ్రెస్ ముస్లింలను వాడుకుంటుందన్నారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల టెండర్లు ఎందుకు పిలువలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనపై అంతా అసంతృప్తే ఉందన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ ముంచిందన్నారు. పాలనా వైఫల్యాలను నిలదీస్తే కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ప్రాజెక్టులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదని దుయ్యబట్టారు. 'రాష్ట్రాన్ని కైలాసంలో పెద్దపాము మింగినట్లైంది. తెలంగాణకు ఇదో మంచి గుణపాఠం. కొందరు అత్యాశకు పోయి చెప్పుడు మాటలు విని మోసపోయారు. రైతు భరోసా ఇస్తారో.. లేదో. ఇచ్చినా కూడా మోసమే.. ఎన్నికల కోసమే ఇస్తారు. రాష్ట్ర ఆదాయం భారీగా పడిపోయింది. భారాస హయాంలో ఆదాయం ఏటా పెరిగితే ఇప్పుడు పడిపోయింది. రూ.13 వేల కోట్ల ఆదాయం పడిపోయిందని కాగ్ నివేదిక స్పష్టం చేసింది. పరిస్థితులు ఇంకా దారుణంగా తయారవుతాయి. మరో నాలుగు నెలల గడిస్తే జీతాలు ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. భూముల ధరలు బాగా పడిపోయాయి, రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతింది. గురుకులాల్లో పురుగుల అన్నం పెడుతున్నారని తల్లిదండ్రులు పిల్లల్ని తీసుకెళ్తున్నారు. మళ్లీ పాత కాంగ్రెస్ మోపైంది. విద్యుత్ కోతలు ఉన్నాయి, తాగునీరు సరిగా రావడం లేదు. సాగునీటి ప్రాజెక్టులను పండపెట్టారు. సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాల కోసం పోరాడదాం. ఇప్పుడే కరెంటు కోతలు ఉంటే.. ఏప్రిల్, మే లో ఎలా ఉంటుందో? రాజ్యం అంటే ఇలానే ఉంటుందా? ఏడాది పూర్తయింది.. ఎండగట్టాలని మన వాళ్లు అంటున్నారు.

ఫిబ్రవరి నెలాఖరులో భారీ బహిరంగసభ పెట్టి ప్రభుత్వాన్ని ఎండగడదాం. నేను గంభీరంగా, మౌనంగా ఈ ప్రభుత్వాన్ని చూస్తున్నాను. కొడితే మామూలుగా కాదు.. గట్టిగా కొట్టడం నాకున్న అలవాటు. నేను ఎన్నో ప్రభుత్వాలను చూశాను కానీ, ఇలాంటి ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఎడాదిలోనే ఇంత
వ్యతిరేకత కాంగ్రెస్ ప్రభుత్వంపై వచ్చింది. కాంగ్రెస్ వాళ్లు కనిపిస్తే జనాలు కొట్టేలా ఉన్నారు. ఏ ప్రభుత్వం కావాలని కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఓటింగ్ పెడితే.. భారాస ప్రభుత్వం కావాలని ఓట్లు వేశారు. తెలంగాణ శక్తి ఏమిటో చూపించి కాంగ్రెస్ మెడలు వంచుదాం. ఫాం హౌస్... ఫాం హౌస్ అని అంటారు. ఇక్కడ అల్లం, ఉల్లిపాయ తప్ప ఏమున్నాయి? కాంగ్రెస్ వాళ్లు ఇక్కడకు వస్తే తలో పార ఇచ్చి తవ్వకోమందాం. కచ్చితంగా రాబోయేది మన ప్రభుత్వమే. అందులో అనుమానం ఏమీ లేదు‘ అని కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హరీస్ రావు, ఎమ్మెల్యేలు సునీతా మహేందర్ రెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా బడ్జెట్

**న్యూఢిల్లీ:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోయే బడ్జెట్ దేశ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేలా ఉంటుందని ప్రధాని మోడీ అన్నారు. పార్లమెంటు సమావేశాలు ప్రారంభం అయిన సందర్భంగా ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ ప్రసంగించారు. ఈ సమావేశాలు ప్రారంభమయ్యే ముందు పార్లమెంటు వెలుపల ప్రధాని మోడీ మీడియాతో మాట్లాడారు. 'పార్లమెంటు సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని నేను భావిస్తున్నాను. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. పార్లమెంటులో సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నాం. ఈ బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని ఆశిస్తున్నాను. ఈ బడ్జెట్ వికసిత్ భారత్‌కు ఊతం ఇస్తుంది. ఇన్నేవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నట్లు' మోడీ చెప్పారు. కొత్త విధానాలైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. ఈ సమావేశాల్లో కీలక బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు మోడీ తెలిప్పారు. ఇప్పుడు జరిగే పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరిపేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోడీ విజ్ఞప్తి చేశారు. జనవరి 31 నుండి ఏప్రిల్ 4 వరకు రెండు విడతల్లో బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. మొదటి విడత సమావేశాలు ఫిబ్రవరి 13న ముగుస్తాయి. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం 16 బిల్లులను ప్రవేశపెట్టాలని చూస్తోంది. వీటిల్లో వక్ఫ్ (సవరణ) బిల్లు, బ్యాంకింగ్ చట్టాల (సవరణ) బిల్లు, రైల్వే (సవరణ) బిల్లు, విపత్తు నిర్వహణ (సవరణ) బిల్లుతోపాటు పలు బిల్లులను ప్రభుత్వం పెట్టనుంది. బడ్జెట్ ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుందని భరోసా ఇచ్చారు. అలాగే పదేళ్ల కాలంలో పార్లమెంట్ సెషన్‌కు ముందు ఈసారే విదేశీ జోక్యం కనిపించలేదని విపక్షాలకు చురకలు అంటించారు.

'పేదలు, సామాన్యులపై మహాలక్ష్మి కృప ఎప్పటికీ ఉండాలి. భారత శక్తిసామర్థ్యాలు మనకు విశేష గుర్తింపును ఇస్తాయి. మూడోసారి ఎన్డీయేకు ప్రజలు పట్టం కట్టారు. మూడోసారి పార్లమెంట్‌లో సంపూర్ణ బ్జడెట్ ప్రవేశపెడుతున్నాం. ఈ వార్షిక పద్దు ప్రజల్లో కొత్త విశ్వాసం నింపుతుంది. భారత్ అభివృద్ధి లక్ష్యంతో మిషన్ మోడ్‌లో ముందుకెళ్తున్నాం. ఇన్నోవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ లక్ష్యంతో దూసుకెళ్తున్నాం. కొత్త విధానాల పైనే ఆర్థిక ప్రగతి ఆధారపడి ఉంటుంది. పార్లమెంటులో చరిత్రాత్మక బిల్లులు
ప్రవేశపెడుతున్నాం. పార్లమెంటు సమావేశాల్లో అన్ని అంశాలపై సమగ్ర చర్చ జరుగుతుందని, ఉభయ సభలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరిస్తాయని భావిస్తున్నాను‘ అని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు.

# ప్రపంచంలో మూడో ఆర్థికశక్తిగా భారత్

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. 'మహా కుంభమేళా జరుగుతున్న సమయంలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభించుకుంటున్నాం. ఇటీవల గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నాం' అని రాష్ట్రపతి హర్షం వ్యక్తంచేశారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఉంటుందని ఆమె తెలిపారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీయే సర్కారు.. గత ప్రభుత్వాల పాలనతో పోలిస్తే మూడు రెట్లు వేగంతో పనిచేస్తోంది. త్వరలో ప్రపంచంలో మూడో ఆర్థికవ్యవస్థగా భారత్ మారనుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పేదరిక నిర్మూలన కోసం అనేక పథకాలు అమలుచేస్తున్నాం. 25 కోట్ల మందిని దారిద్య్రం నుంచి బయటకు తీసుకొచ్చాం. అర్హులందరికీ లబ్ది చేకూరేలా సంక్షేమ పథకాలను వేగంగా అమలుచేస్తున్నాం అని అన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలను నెరవేరుస్తున్నాం. అదనంగా మూడు కోట్ల కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజనను పొడిగించాం అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద.. 70 ఏళ్లు పైబడిన ఆరు కోట్ల మంది
వృద్ధులకు ఆరోగ్య బీమా అందిస్తోంది. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు ప్రవేశపెడుతున్నాం. విద్యారంగంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. యువతకు నూతన ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. నూతన విద్యా విధానంతో ఆధునిక విద్యా వ్యవస్థను ఏర్పాటుచేశాం. సంస్కరణలు వేగవంతం చేశాం. ఒకే దేశం-ఒకే ఎన్నిక, వక్ఫ్ సవరణ బిల్లు అమలు దిశగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నాం అని అన్నారు. దేశంలో కార్పొరేట్ సంస్థలకు మహిళలు నాయకత్వం వహిస్తున్నారు. ఒలింపిక్ పతకాలు సాధిస్తూ దేశం గర్వించేలా చేస్తున్నారు. వారి సాధికారకతకు కృషి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల్లో డిజిటల్ సేవల కల్పనలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు గొప్ప ముందడుగు. నేషనల్ రూరల్ లైవ్లీహుడ్ మిషన్ కింద 91 లక్షలకు పైగా స్వయం సహాయక బృందాలకు సాధికారికత కల్పిస్తున్నాం. 3 కోట్ల మందిని లక్‌పతీ దీదీగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అన్నారు. భారత్‌ను గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్‌హౌస్‌గా మార్చడమే మా లక్ష్యం. నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్‌ను ప్రారంభించాం. కృత్రిమ మేధ రంగంలో 'భారత ఏఐ మిషన్'ను మొదలుపెట్టాం. భారత్ తన సొంత మానవ సహిత అంతరిక్ష ప్రయోగం గగన్‌యాన్‌ను ప్రయోగించే రోజు ఎంతో దూరంలో లేదు. ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ పథకాలు, ఇ-కామర్స్ ఎగుమతి కేంద్రాలు దేశంలో అన్ని రంగాల్లో వ్యాపారాలను ప్రోత్సహిస్తున్నాయి. సైబర్ సెక్యూరిటీలో సమర్థత కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. డిజిటల్ మోసాలు, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, దేశ భద్రతకు పెను సవాళ్లుగా మారాయి. ప్రపంచ వేదికపై డిజిటల్ టెక్నాలజీలో భారత్ కీలకపాత్ర పోషిస్తోంది. మన యూపీఐ లావాదేవీల వ్యవస్థ విజయాన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా ప్రశంసించాయి. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచింది.

ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం దేశవ్యాప్తంగా 1.75లక్షల ఆరోగ్య మందిర్‌లను ఏర్పాటుచేశాం. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల కోసం వారు ఉపయోగించే పలు ఔషధాలపై కస్టమ్ సుంకాన్ని రద్దు చేశాం. గర్భిణులు, పిల్లల వ్యాక్సినేషన్ కోసం యు-విన్ పోర్టల్‌ను ప్రారంభించాం. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు సాగు ఉత్పత్తులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. కచ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో 'మిషన్ మౌసం'ను ప్రారంభించాం. సహకార రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం అని వివరించారు. ఆర్టికల్ 370 తర్వాత జమ్మూకశ్మీర్‌లో పరిస్థితులు మెరుగయ్యాయి. సంస్కరణలు, పనితీరు, పరివర్తన అనేవి ప్రభుత్వ పాలనకు బలమైన స్తంభాలుగా మారాయన్నారు. సరిహద్దుల రక్షణ, అంతర్గత భద్రత కోసం ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంది. వామపక్ష అతివాదానికి వ్యతిరేకంగా పోరాటం చివరిదశకు చేరింది. నక్సల్స్ ప్రభావిత జిల్లాల సంఖ్య 38కు తగ్గింది. రక్షణ రంగంలో స్వావలంబన దిశగా కీలక అడుగులు వేస్తున్నాం అని రాష్ట్రపతి అన్నారు. బడ్జెట్-2025లో రైతులు, మహిళలు, పేదలు, యువతకు ప్రాధాన్యం ఇస్తున్నాం. రూ.70 వేల కోట్లతో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. దేశాభివృద్ధి ఫలాలు అందరికీ అందాలన్నదే మా లక్ష్యం. పేద, మధ్యతరగతి ప్రజలకు హోమ్ లోన్ సబ్సిడీ ఇస్తున్నాం. ఉద్యోగుల కోసం 8వ వేతన సంఘాన్ని నియమించాం. 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చాం. వన్ నేషన్ ? వన్ ఎలక్షన్ దిశగా అడుగులు వేస్తున్నాం. ట్యాక్స్ విధానాలను సరళీకరించాం. భారత్ త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతుంది. చట్ట సభల్లో మహిళలకు రిజర్వేషన్లతో గొప్ప ముందడుగు వేస్తున్నాం. 70 ఏళ్లు దాటిన 6 కోట్లమందికి ఆరోగ్య బీమా కల్పిస్తున్నాం. యువతకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాం. దేశంలో లక్షా 15 వేల మంది మహిళలు లక్‌పతీ దీదీలుగా మారారు. మూడు లక్షలమంది మహిళలను లక్‌పతీ దీదీగా మార్చాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం'



అని రాష్ట్రపతిముర్ము తన ప్రసంగంలో వివరించారు. రాజ్యాంగం ముందునాటి చట్టాలను సమీక్షిస్తున్నాం..ప్రస్తుత కాలానికి తగినట్లు ఆ చట్టాలను మారుస్తున్నాం. అటల్ టన్నెల్, సోన్‌మార్గ్ టన్నెల్ వంటివి నిర్మించాం. భారత మెట్రో నెట్‌వర్క్ 1000 కిలోమీటర్ల మైలురాయిని దాటింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద మెట్రో నెట్‌వర్క్‌గా నిలిచిందిభావితరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకుంటున్నాం. చ్చితమైన వాతావరణ సమాచారాన్ని అందించేందుకు రూ.2000 కోట్లతో మిషన్ మౌసంను ప్రారంభించాం అని వివరించారు. ఆమె ప్రసంగిస్తు న్నంత సేపు ప్రధాని మోడీ సహా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు. అంతకుముందు రాష్ట్రపతి సంప్రదాయ పద్ధతిలో పార్లమెంట్‌కు చేరుకోగానే ఉప రాష్ట్రపతి ధన్‌కడ్, స్పీకర్ ఓంబిర్లాలు స్వాగతం పలికారు.

## నేడు ఢిల్లీకి వెళ్లనున్న సీఎం చంద్రబాబు



అమరావతి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ఢిల్లీకి వెళ్లనున్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన ప్రచారం చేయనున్నారు. ఎన్డీయే పొత్తులో భాగంగా బీజేపీ తరపున ప్రచారం చేయాలని టీడీపీ నిర్ణయించింది. ఈ మేరకు ఢిల్లీకి చంద్రబాబు రేపు వెళ్లనున్నారు. బీజేపీకి మద్దతుగా తెలుగువారున్న ప్రాంతాల్లో ఆయన ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించి నేడు ఢిల్లీలో ఆంధ్ర అసోసియేషన్‌తో టీడీపీ ఎంపీలు సమావేశం కానున్నారు. ఆదివారం రోజు ఎంపీలతో కలిసి బీజేపీ తరఫున చంద్రబాబు ప్రచారం చేయనున్నారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్, బీజేపీ, ఆప్ పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. ప్రతి పార్టీ తమ అగ్రనాయకులను రంగంలోకి దింపుతూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఎన్నికలకు మరి కొన్ని రోజులు మాత్రమే ఉండడంతో జోరుగా ప్రచారం సాగుతోంది. పోటాపోటీలు ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలు ప్రకటిస్తూ ఓటర్లను తమవైపునకు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నాయి. మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ముఖ్య నేతలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఉభయ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా- గుంటూరు జిల్లాల నేతలతో నేడు ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరాబత్తుల రాజశేఖర్, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌ను కూటమి అభ్యర్థులుగా బలపరిచామని తెలిపారు. ఫిబ్రవరి 27న జరిగే ఎన్నికల్లో వారిని భారీ మెజార్టీతో గెలిపించేలా చూడాలని ఆదేశించారు.

## ఏపీకి ప్రత్యేక హెూదాపై ప్రశ్నించాలి

**అమరావతి:** కేంద్రంలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న చంద్రబాబు ఏపీకి ప్రత్యేక హెూదా గురించి ప్రశ్నించాలని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. హెూదా ఇవ్వకపోతే తక్షణమే కేంద్రానికి మద్దతును ఉపసంహరించుకోవాలన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనే కేంద్రాన్ని ప్రత్యేక హెూదాపై నిలదీయాలని చంద్రబాబుకు రాసిన సుదీర్ఘ లేఖలో పేర్కొన్నారు. మీ మద్దతుతో అధికారం అనుభవిస్తున్న నరేంద్ర మోదీ రాష్ట్ర విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని కోరారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో కూటమి పార్టీ ఎంపీలు తమ గళాన్ని విప్పాలని సూచించారు. 10 ఏళ్లు హెూదా ఇస్తామని ప్రధాని హామీని ప్రశ్నించాలన్నారు. కూటమి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోలేకపోతే రాష్ట్ర ప్రజల ముందు మరోసారి మిమ్మల్ని ద్రోహిగా నిలబెడతామని హెచ్చరించారు. 2014లో బీజేపీ ప్రత్యేక హెూదా ఇస్తుందని ఎన్డీయేలో భాగస్వామ్యమై కేంద్ర క్యాబినెట్‌లో పదవులు అనుభవించారని, ప్రస్తుత కేంద్ర మంత్రి వర్గంలోనూ ప్రాతినిధ్యం అనుభవిస్తున్న దృష్ట్యా హెూదాపై స్పందించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం అప్పుల్ల ఉందని, కొత్తగా అప్పులు పుట్టడం లేదని, రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సంపద సృష్టి జరగాలని చెప్పే మీరు హెూదాతోనే సంపద సృష్టి జరుగుతుందని తెలుసుకోకపోవడం మీ అవివేకానికి నిదర్శనమని విమర్శించారు.

## సోషల్‌మీడియాలో అసభ్య పోస్టులు పెడితే కఠిన చర్యలు : డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా

అమరావతి:సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ కొత్త డీజీపీ హరీష్‌కుమార్ గుప్తా అన్నారు. నూతన టెక్నాలజీ సహాయంతో రాష్ట్రాంలో నేరాలను అరికడతామని వెల్లడించారు. శుక్రవారం విజయవాడలో ఏర్పాటు చేసిన డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీ విరమణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏపీ పోలీసు శాఖలో ద్వారకా తిరుమలరావు చెరగని ముద్ర వేశారని, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు అనేక చర్యలు తీసుకున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలో మత్తుపదార్థాల నియంత్రణకు ఈగల్ టీమ్ ఏర్పాటు, సీసీ కెమెరాల ఏర్పాటు తదితర కార్యక్రమాలను వివరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ టెక్నాలజీతో పోలీసుల సేవలను కొనసాగిస్తామని కొత్త డీజీపీ అన్నారు. నూతన డీజీపీగా నా శక్తిమేర పనిచేస్తానని పేర్కొన్నారు. పదవీ విరమణ చేస్తున్న ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ సర్వీసులో చేరినప్పటి నుంచి అనేక సవాళ్లు చూశానని అన్నారు. సంప్రదాయ పోలీసింగ్ నుంచి సాంకేతిక పోలీసింగ్ వైపు మారామని వివరించారు. గడిచిన కొన్ని రోజులుగా సైబర్ క్రైమ్, గంజాయి, చిన్నారులపై నేరాల నియంత్రణకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. విపత్తుల సమయంలో ఏపీ పోలీసులు సాహసోపేతంగా పని చేశారని వివరించారు. క్రమ శిక్షణ, నిజాయితీ, సంకల్పం కలిగి ఉంటే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు.

## పార్లమెంటు ముందుకు ఆర్థిక సర్వే

**న్యూఢిల్లీ:** 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ..దేశ జీడీపీ 6.3-6.8శాతంగా ఉండొచ్చని, ప్రైవేటు రంగ వినియోగం స్థిరంగా ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. వచ్చే ఏడాది ఆర్థిక పరిస్థితులు మందకొడిగా ఉంటాయని అంచనా వేసింది. ఆర్థిక సర్వే ప్రకారం, 2024-25లో దేశీయ ఆర్థిక వ్యవస్థ మందకొడిగా కొనసాగే అవకాశం ఉంది. తయారీ రంగం బలహీనపడటం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడం వృద్ధి రేటును ప్రభావితం చేస్తోంది. 2024ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జిడిపి 8.2శాతంగా ఉంటే, కొత్త ఆర్థిక సంవత్సరంలో ఇది 6.4శాతం స్థాయికి తగ్గొచ్చని అంచనా వేసింది. రబీ పంట దిగుబడి బాగుంటే.. 2026 తొలి అర్ధభాగంలో ఆహార పదార్థాల ధరలు తగ్గే అవకాశం ఉంటుందని అంటున్నారు. ఖరీఫ్ పంట రావడంతో ఆహార పదార్థాల ధరలు తగ్గాయి. దీంతో 2024-25 నాలుగో త్రైమాసికంలో ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చని భావిస్తున్నారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2024-25 ఆర్థిక సర్వేను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శుక్రవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగం పూర్తయిన తర్వాత ఆమె ఆర్థిక సర్వేను సభ ముందు ఉంచారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా సభను శనివారానికి వాయిదా వేశారు. ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్‌ను నిర్మలమ్మ సభకు సమర్పించనున్నారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అఫ్ఫై÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950-51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్‌తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బడ్జెట్‌కు ఒకరోజు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణ భయాలు కాస్త తగ్గుముఖం పట్టొచ్చు. అయితే, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల రూపంలో ఇంకా ముప్పు పొంచే ఉంది. ప్రభుత్వ మూలధనం పెరగడం, వ్యాపార అంచనాలు మెరుగుపడటంతో పెట్టుబడులు పుంజుకుంటాయని అంచనా వేస్తున్నారు. దేశీయంగా నెలకొన్న వాతావరణ పరిస్థితులు, అంతర్జాతీయంగా బలహీన డిమాండ్ నేపథ్యంలో గతేడాది తయారీ రంగం ఒత్తిడికి గురైంది. తయారీ రంగం నెమ్మదించడం, కార్పొరేట్ పెట్టుబడులు తగ్గడంతో 2024-25లో భారత వృద్ధి రేటు 6.4శాతానికి పరిమితం కావొచ్చు. గత నాలుగేళ్లలో ఇదే అత్యల్పం. 2023-24లో వృద్ధి రేటు 8.2శాతంగా ఉండగా.. 2022-23లో 7.2శాతం, 2021-22లో 8.7శాతంగా ఉంది. గత ఆర్థిక సంవత్సరంలో దేశంలో ఐపీఓ లిస్టింగ్‌లు గణనీయంగా నమోదయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా ఐపీఓ లిస్టింగ్‌ల్లో మన వాటా 30శాతంగా ఉంది. 2023తో పోలిస్తే ఇది 17శాతం ఎక్కువ. గత ఐదేళ్లలో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. దీని వల్ల భారీ మౌలికవసతుల రంగాల్లో కేంద్ర మూలధన వ్యయం 2020 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 38.8శాతం పెరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 5853 కిలోమీటర్ల జాతీయ రహదారులను నిర్మాణం పూర్తి చేశారు. జల్ జీవన్ మిషన్ కింద ఇప్పటివరకు 12 కోట్లకు పైగా
కుటుంబాలకు కొళాయిల ద్వారా తాగు నీరు సదుపాయం లభించింది. 2023-24లో నమోదైన 8.2శాతం వృద్ధి రేటితో పోలిస్తే గణనీయంగా తక్కువని చెప్పొచ్చు. ఆర్థిక సర్వే ప్రకారం, దేశీయ ఆర్థిక వ్యవస్థకు కొన్ని బలమైన అంశాలు కూడా ఉన్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, సమతుల్య ఆర్థిక ఏకీకరణ, స్థిరమైన ప్రైవేట్ వినియోగం భారత ఆర్థిక వ్యవస్థను నిలబెడతాయని పేర్కొంది. ఆర్థిక సర్వేలో కీలక అంశాలు గమనిస్తే.. తయారీ రంగం బలహీనత, పెట్టుబడుల తగ్గుదల ప్రధాన ప్రతికూలతలుగా మారనున్నాయి. బలమైన బాహ్య ఖాతాలు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం వృద్ధికి సహాయపడతాయి. ఇది ప్రస్తుతం దేశ ఆర్థిక పరిస్థితిని, ఎదురవుతున్న సవాళ్లను విశ్లేషిస్తుంది. అలాగే, సంస్కరణలు, అభివృద్ధికి సంబంధించిన మార్గదర్శకాలను అందిస్తుంది. కేంద్ర బ్జడెట్‌ను శనివారం ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టనున్నారు. పెట్టుబడి దారులు, వ్యాపార వర్గాలు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ బడ్జెట్‌లో ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి!

# ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలి:

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్



ఎస్ఆర్ ఆర్ కాలేజీ నుంచి సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్ ర్యాలీముగిసిన రోడ్డు భద్రత మాసోత్సవం

వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రాణాలు కాపాడుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవం ముగింపు కార్యక్రమంలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్ఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ లో జెండా ఊపి హెల్మెట్ ర్యాలీని రోడ్ సేఫ్టీ చైర్ పర్సన్, కలెక్టర్ ప్రారంభించారు.

అనంతరం గీతా భవన్ వద్ద ఉన్న సర్కస్ గ్రౌండ్ వరకు హెల్మెట్లు ధరించి బైక్ ర్యాలీ నిర్వహించారు.

కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులు హెల్మెట్ ధరించి బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సర్కస్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అతివేగంతో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడవద్దు అన్నారు. వాహనదారులు తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను గుర్తుకు తెచ్చుకోవాలన్నారు.

రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రతినెల అవగాహన కల్పించాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు.

ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పిస్తామని పేర్కొన్నారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో నగరపాలక కమిషనర్ చాహత్ బాజ్ పేయి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, డీటీసీ పురుషోత్తం, డీటీఓ శ్రీకాంత్ చక్రవర్తి, రాజన్న సిరిసిల్ల జిల్లా డీటీవో లక్ష్మణ్, ఎంవీఐలు రవికుమార్, వంశీధర్, ఏఎంవీఐలు హరిత యాదవ్, స్రవంతి, ఆర్టీసీ, ఎక్సైజ్ శాఖ, ట్రాన్స్ పోర్ట్ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ, సిబ్బంది, పలువురు వాహనదారులు, ఎన్ సీ సీ కేడేట్లు పాల్గొన్నారు.



# ఆళ్లగడ్డ మున్సిపల్ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు..

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ...

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మాట్లాడుతూ మున్సిపల్ సమావేశం అంటే ప్రజలందరికీ ఉపయోగపడేది కనుక ప్రతి ఒక కౌన్సిలర్ మున్సిపల్ సమావేశానికి హాజరు కావాలి. వైసిపి కౌన్సిలర్లు ఎందుకు గెలిచారో వారికె అర్థం కావడం లేదు ప్రజల సమస్యలు తెలుసుకోవాలంటే సమావేశానికి హాజరు కావాలి కదా....వైసీపీ నాయకుడు ఎవరో చెబుతున్నారు అంట ఎమ్మెల్యే గారు వస్తే మున్సిపల్ సమావేశానికి వెళ్లొద్దని రాకుంటే నాకేమీ పోయేదేమీ లేదు నేను చేసేది నేను చేస్తాను ప్రజల్లో మొహం కూడా చూపించుకో లేకుండా తిరుగుతారు...మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లకి ఏ సమస్య ఉన్న నాతో చెప్పుకోమని కచ్చితంగా సంబంధిత మంత్రులతో మాట్లాడి చేపిస్తానని ప్రజలెవరు ఇబ్బంది పడకుండా చూసుకుంటానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు హామీ ఇవ్వడం జరిగింది...ఆళ్లగడ్డ పట్టణంలోని రెండు స్టేడియంలను విజిట్ చేయడం జరిగింది షాప్ చైర్మన్ రవి నాయుడు ఐదు కోట్ల నిధులతో ఈ రెండు స్టేడియాలను డెవలప్మెంట్ చేయాలని కమిషనర్ కు చెప్పడం జరిగింది...టిట్కో గృహాలు చాలా వరకు దెబ్బ తినడం జరిగింది ఎలక్షన్ క్యాంపెయిన్ లో కూడా నేను వెళ్లి చూడడం జరిగింది వర్షాకాలంలో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు వాటిని సరిచేసి టిట్కో గృహాల్లో కూడా కొన్ని గృహాలు మిగిలి ఉన్నాయి వాటిని ప్రజలకు చేరవేసేలాగా చూస్తాను హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు... ఆళ్లగడ్డ తాలూకా ప్రజలకు తెలియజేయడమేమనగా బీసీ కార్పొరేషన్ లోన్స్ ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేయడమైనది అర్హులైన వారు ఈ లోన్ కి అప్లై చేసుకోవాల్సిందిగా తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు

# ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను పూర్తిచేస్తాం- జిల్లా కలెక్టర్ శ్రీమతి

బేతంచర్ల, ఉదయం న్యూస్:



బేతంచర్ల మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, ఐటిఐ కాలేజీ, వాల్మీకి భవనం, ఎంఎస్ఎంఈ భవన యూనిట్లు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ తదితర పనులు దాదాపు పూర్తి కావచ్చాయని అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శుక్రవారం బేతంచెర్ల మండలంలోని అసంపూర్తిగా ఉన్న భవనాలను కలెక్టర్ పరిశీలిస్తూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ 36 కోట్లతో నిర్మిస్తున్న బీసీ రెసిడెన్షియల్ పాఠశాల, ఐదున్నర కోట్లతో నిర్మిస్తున్న ఎంఎస్ఎంఈ భవన యూనిట్, ఏడున్నర కోట్లతో నిర్మిస్తున్న ఐటిఐ జూనియర్ కాలేజీ, రెండు కోట్ల నిర్మిస్తున్న బీసీ కమ్యూనిటీ వాల్మీకి భవనము, 80 లక్షలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పునరుద్ధరణ పనులు పూర్తి దశకు చేరుకున్నాయని పెండింగ్లో ఉన్న బిల్లులను ప్రభుత్వానికి నివేదించి త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని కలెక్టర్ తెలిపారు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్లో 148 టాయిలెట్లకు రన్నింగ్ వాటర్, త్రాగునీటి వసతి కల్పించామన్నారు, విద్యుత్ బిల్లులు పెండింగ్లో ఉన్నప్పటికీ విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా విద్యుత్ కనెక్షన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించామన్నారు. పాఠశాలలో చదువుతున్న 441 మంది పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిని దత్తత తీసుకొని 100% ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# గద్దర్ గొప్ప కళాకారుడు

వనపర్తిఉదయం న్యూస్




సామాజిక అసమానతలు, తెలంగాణ సాధన కొరకు గళమెత్తిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ గొప్ప కళాకారుడని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం అన్నారు. జనవరి, 31 శుక్రవారం ప్రజా గాయకుడు గద్దర్ జయంతి వేడుకలను ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ముందు సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి, జిల్లా సాంస్కృతిక కళాకారులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి గద్దర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా సాంస్కృతిక కళాకారుల ఆట పాటలతో ఉదయం నుండి గద్దర్ స్వయంగా పాడిన పాటలు, ఆయన పై కళాకారులు రచించిన పాటలు పాడుతూ ప్రజల్లో గద్దర్ యొక్క జ్ఞాపకాలను మననం చేసుకున్నారు. ప్రజా సంఘాల నాయకులు సతీష్, గంధం నాగరాజ్, చీర్ల చందర్, జిల్లా సాంస్కృతిక శాఖ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూల్ లో హైకోర్టు బెంచ్.... ఎం.ఎల్. ఏ.చరిత.

కర్నూల్ ప్రతినిధిఉదయం న్యూస్:



పాణ్యం నియోజకవర్గం

%ఈరోజు పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి గారు వారి క్యాంపు కార్యాలయం లో మీడియా సమావేశం నిర్వహించి ఇటీవల సీఎం చంద్రబాబు నాయుడు గారు కర్నూలు జిల్లా కు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం తో ఎమ్మెల్యే చరిత రెడ్డి గారు కృతజ్ఞతలు తెలిపారు అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం మరియు అమ్మ హాస్పిటల్ సర్కిల్ నందు టీడీపీ శ్రేణులతో కలిసి స్వీట్లు పంచుతూ థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులతో సంతోషం వ్యక్తం చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కల్లూరు అర్బన్ కన్వీనర్ పెరుగు పురుషోత్తం రెడ్డి గారు, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ గారు, వాణిజ్య విభాగం అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె నాగిరెడ్డి గారు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి అడ్వకేట్ నాగముని గారు,ముస్లిం మైనారిటీ అధ్యక్షుడు యస్ ఫిరోజ్ గారు,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మహేష్ గౌడ్ గారు,అర్బన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈదమ్మ విగ్రహ పున ప్రతిష్ఠ పూజలో పాల్గొన్న మాజీ మంత్రి

పెబ్బేరు ఉదయం న్యూస్



కొల్లాపూర్ ప్రజల ఆరాధ్య దైవం,ఆదిపరాశక్తి ఈదమ్మ తల్లి దేవత పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కొల్లాపూర్ పట్టణంలో ఈదమ్మ తల్లి గుడి పున నిర్మాణం,విగ్రహాల పునః ప్రతిష్ఠ అత్యంత వైభవంగా తన సొంత ఖర్చులతో నిర్వహించిన మాజీ ఎం.ఎల్.ఏ బీరం.విజయమ్మ హర్షవర్ధన్ రెడ్డి దంపతులను అభినందించారు. ఈ ఆలయ పునః ప్రతిష్ఠకు అహర్నిశలు కృషి చేసిన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు.

మాజీ ఎం.ఎల్.ఏ బీరం.హర్షవర్ధన్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నిరంజన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి కామెంట్స్...

ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ




ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నిన్న కొందరు వైసీపీ వాళ్లు మాట్లాడిన మాటలపై రేపు డెబిట్ కి మేము సిద్ధం దమ్ముంటే మీరు రెడీగా ఉండండి అంటూ సవాల్ విసిరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మీరు ఏదైనా ఆధారాలతో డెబిట్ కు రెడీగా ఉండండి మీ ఇంటి దగ్గరే డెబిట్ కి మేము సిద్ధం...వైసిపి నాయకులు ప్రభుత్వం పోయాక ఏం చేయాలో అర్థం కాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు...

తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి, వాటిలో ఎన్ని చేశారో కూడా అవగాహన లే దు వైసిపి నాయకులకు

వైసిపి నాయకులు నిద్రపోయి కళ్ళు మూసుకొని మాట్లాడుతున్నారు...

ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తున్నాం

ముఖ్యంగా పెన్షన్లు గతంలో కంటే పెంచి ఇవ్వడం జరిగింది.

మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఇవన్నీ వైసిపి నాయకులకు కనబడటం లేదా వైసిపి నాయకులు కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కు అలవాటు పడ్డారు

ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పినా అది అబద్ధమే అవుతుంది తప్ప నిజం అవ్వదు...అర్హతను మరిచి మాట్లాడితే ఊరుకోము

తెలుగుదేశం పార్టీలో ఇంకా క్రమశిక్షణ ఉంది కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారులోకేష్ అన్న గారు గత ప్రభుత్వానికి మనకు తేడా ఉండాలని చెప్పడం జరిగింది

యువత మంచిదారిలో నడవాలి, ఉద్యోగాలు, పరిశ్రమలు రావాలని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారు...విదేశీ విద్య పేరుతో గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ఎంత మంది విద్యార్థులను విదేశాలకు పంపించారు.

వైసిపి నాయకులు కేవలం కక్ష సాధింపు రాజకీయాలు మాత్రమే చేశారు తప్ప ఎక్కడ ఒక అభివృద్ధి కూడా లేదు...లోకేష్ అన్న ను యువ గళం పాదయాత్రలో చాలా ఇబ్బందులు పెట్టారు అందుకే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు మీరు ప్రతిపక్షాని కూడా పనికిరానివారని పక్కన పెట్టేశారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు పేర్కొన్నారు.ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు నిన్న కొందరు వైసీపీ వాళ్లు మాట్లాడిన మాటలపై రేపు డెబిట్ కి మేము సిద్ధం దమ్ముంటే మీరు రెడీగా ఉండండి అంటూ సవాల్ విసిరిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు మీరు ఏదైనా ఆధారాలతో డెబిట్ కు రెడీగా ఉండండి మీ ఇంటి దగ్గరే డెబిట్ కి మేము సిద్ధం...వైసిపి నాయకులు ప్రభుత్వం పోయాక ఏం చేయాలో అర్థం కాక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు...

తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవి, వాటిలో ఎన్ని చేశారో కూడా అవగాహన లే దు వైసిపి నాయకులకు

వైసిపి నాయకులు నిద్రపోయి కళ్ళు మూసుకొని మాట్లాడుతున్నారు. ..ప్రభుత్వం వచ్చిన తక్కువ కాలంలోనే సూపర్ సిక్స్ లోని హామీలను ఒక్కొకటిగా నెరవేరుస్తూ వస్తున్నాంముఖ్యంగా పెన్షన్లు గతంలో కంటే పెంచి ఇవ్వడం జరిగింది

మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఇవన్నీ వైసిపి నాయకులకు కనబడటం లేదావైసిపి నాయకులు కేవలం డైవర్షన్ పాలిటిక్స్ కు అలవాటు పడ్డారు

ఒక అబద్ధాన్ని పదే పదే చెప్పినా అది అబద్ధమే అవుతుంది తప్ప నిజం అవ్వదు...అర్హతను మరిచి మాట్లాడితే ఊరుకోము

తెలుగుదేశం పార్టీలో ఇంకా క్రమశిక్షణ ఉంది కాబట్టే మీరు మాట్లాడగలుగుతున్నారు

లోకేష్ అన్న గారు గత ప్రభుత్వానికి మనకు తేడా ఉండాలని చెప్పడం జరిగింది

యువత మంచిదారిలో నడవాలి, ఉద్యోగాలు, పరిశ్రమలు రావాలని ఈ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళుతున్నారు...

విదేశీ విద్య పేరుతో గత ఐదు సంవత్సరాల్లో జగన్మోహన్ రెడ్డి ఎంత మంది విద్యార్థులను విదేశాలకు పంపించారు.

వైసిపి నాయకులు కేవలం కక్ష సాధింపు రాజకీయాలు మాత్రమే చేశారు తప్ప ఎక్కడ ఒక అభివృద్ధి కూడా లేదు...

లోకేష్ అన్న ను యువ గళం పాదయాత్రలో చాలా ఇబ్బందులు పెట్టారు అందుకే ఈరోజు ఈ రాష్ట్ర ప్రజలు మీరు ప్రతిపక్షాని కూడా పనికిరానివారని పక్కన పెట్టేశారు అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారు పేర్కొన్నారు.

# అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి.



ఉదయం న్యూస్

నగరంలోని అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహార పదార్థాలు ప్రజలకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉన్న అన్నా క్యాంటీను కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడారు. రోజూ ఎంతమంది వస్తున్నారు? ఎన్ని టోకెన్లు ఇస్తున్నారు? ఆహార పదార్థాలు సకాలంలో వస్తున్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ప్రజలకు మరుగుదొడ్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. నగరపాలక సంస్థ అధికారులు, సచివాలయం సిబ్బంది ప్రతి నిత్యం అన్నా క్యాంటీన్లు పరిశీలించి ప్రజలకు నాణ్యమైన భోజనం అందేలా చూడాలని, ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని ఆ సౌకర్యాలు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఏవైనా అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని సిబ్బందిని హెచ్చరించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం

# శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళం రూ. 2,02,232/-లను సి. లక్ష్మీ సుధాకర్, విజయవాడ అందజేశారు. ఈ మొత్తాన్ని పర్యవేక్షకులు టి. హిమబిందుకు అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి.

# పార్లమెంటులో ఆకట్టుకున్న ద్రౌపతి ముర్ము ప్రసంగం..!

**న్యూఢిల్లీ, ఉదయం న్యూస్**



కేంద్ర సర్కారు మూడురెట్ల వేగంతో పనిచేస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి పార్లమెంటులో ద్రౌపది ముర్ము ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు.

తమ లక్ష్యం భారతదేశాన్ని గ్లోబల్ ఇన్నోవేషన్ పవర్ హౌస్‌గా మార్చడమని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఇండియా ఏఐ మిషన్ ప్రారంభమైందని చెప్పారు.

ప్రభుత్వం ఒకే దేశం, ఒకే ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లుపై చర్యలు తీసుకుందని ద్రౌపది ముర్ము అన్నారు. మహిళల నేతృత్వంలోని దేశంలో అభివృద్ధి జరగాలని ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు.

ప్రభుత్వం యువత విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, వారికి కొత్తగా ఉపాధి అవ కాశాలను సృష్టించిందని ద్రౌపది ముర్ము అన్నారు. దేశంలో 25 కోట్ల మందిని దారిద్ర్య రేఖ నుంచి బయటకు తెచ్చామని తెలిపారు.దేశంలోని మహిళలు వేగంగా సాధికారత సాధించేలా చర్యలు తీసుకుంటామని, ద్రౌపది ముర్ము వ్యాఖ్యానించారు. ప్రభుత్వం కొత్త పథకాలను వేగంగా అమలు చేస్తోందని ఆమె తెలిపారు.

సైబర్ భద్రతలో సామర్థ్యాన్ని మరింత పెంచుకోవడానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,ఆమె అన్నారు. డిజిటల్ ఫ్రాడ్, సైబర్ క్రైమ్, డీప్‌ఫేక్ వంటివి సామాజిక, ఆర్థిక, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లని, చెప్పారు. ప్రపంచ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ త్వరలోనే అవతరించనుందని ముర్ము అభిప్రాయపడింది.

# మొదట వారికే ఇందిరమ్మ ఇళ్లు..!

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం నుండి**




మొదట వారికే ఇందిరమ్మ ఇళ్లు తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను మరోసారి పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను హౌసింగ్ కార్పొరేషన్ ఆదేశించింది. జాబితాలో అనర్హుల పేర్లను తొలగించాలని సూచించింది. దరఖాస్తులను 3 కేటగిరీలుగా %ూ1, ూ2, ూ%3 విభజించింది. %ూ%1లోకి సొంత స్థలం ఉండి ఇళ్లు లేని వాళ్లు, %ూ%2లోకి స్థలం, ఇళ్లు రెండూ లేని వాళ్లు, %ూ%3లోకి అద్దె రేకులు పెంకుటిళ్లలో ఉన్నవారు వస్తారు. తొలి దశలో %ూ%1 కేటగిరీ వారికి ఇళ్లు మంజూరు చేస్తారని సమాచారం.

# 450 మంది సువాసినీలతో మూల గాయత్రి మంత్రములతో కుంకుమార్చన

**శ్రీవాసవీమాతా ఆత్మార్పణ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం :**



శ్రీమాతా వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 450 మంది సువాసినీలతో మూల గాయత్రి మంత్రములతో కుంకుమార్చన నిగ్వహించారు. ఆర్యవైశ్య వర్తక సంఘ భవనము, యువజన సంఘం ఆధ్వర్యంలో భీమవరం త్యాగరాజ భవనంలో శ్రీమాతా వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అమ్మవారికి పట్టు వస్త్రాలను అందించి ఆత్మార్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామోత్సవం, రథోత్సవం, అష్టోత్తర (108 కలశములు) కలశాభిషేకం, 450 మంది సువాసినీలతో మూల గాయత్రి మంత్రములతో కుంకుమార్చన, లక్ష చామంతి పూలతో లక్ష పుష్పార్చన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అన్న వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి తటవర్తి బదరీ లక్ష్మీనారాయణ, యువజన సంఘం అధ్యక్షుడు జూలూరి వెంకటేష్, కార్యదర్శి పెరుమాళ్ళ శివ, వబిలిశెట్టి కిషోర్, పులవర్తి విశ్వనాథరావు, బోండా నిషాంత్, మండ చంద్రశేఖర్, సమయమంతుల రవిప్రసాద్, నవీన్, కోళ్ల నాగేశ్వరరావు, కారుమూరి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ గేమ్స్ ఆడొద్దని చెప్పినందుకు కన్నతల్లిని దారుణంగా హత్య చేసిన కొడుకు....



విశాఖపట్నం :-మల్కాపురం కోస్ట్ గార్డ్ క్వార్టర్స్ లో అర్ధరాత్రి హత్య జరిగింది.కోస్ట్ గార్డ్ కమాండెంట్ గా పనిచేస్తున్న బల్బీర్ సింగ్ పెద్ద కుమారుడు అన్మోల్ సింగ్ ఆన్లైన్ గేమ్స్ కు అలవాటు పడ్డంతో మొబైల్, లాప్టాప్ ను తల్లి అల్కా సింగ్ తీసుకుంది. లాప్టాప్, మొబైల్ తనకు ఇవ్వాలంటూ తల్లితో గొడవపడ్డాడు.

ఈ ఘర్షణలో సమీపంలో ఉన్న కత్తి తీసి తల్లి అల్కా సింగ్ పై విచక్షణ రహితంగా దాడి చేయడం తో తల్లి అక్కడికక్కడే మృతి చెందడంతో తలుపు తాళాలు వేసి కొడుకు అక్కడి నుంచి పరారయ్యాడు మల్కాపురం పోలీసులు నిందితను అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు.

# తెలంగాణ గవర్నర్‌ను కలిసిన మిస్సెస్ ఇండియా 2024



బాపట్ల: మిస్సెస్ ఇండియా 2024 శ్రీమతి ముప్పిడి సుష్మ శుక్రవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ను హైదరాబాద్ రాజభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ తెలంగాణకు చెందిన మహిళ మిస్సెస్ ఇండియా గా ఎన్నిక కావడం తెలంగాణ గర్వపడే విషయమని, మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన శ్రీమతి సుష్మ ను ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలన్నింటికీ ఆహ్వానించాలని తన కార్యాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా శ్రీమతి సుష్మా మాటడుతూ తెలంగాణ రాష్ట్రానికి చేనేత బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న తాను, ప్రభుత్వ కార్యక్రమాలకు గవర్నర్ ఆహ్వానించినప్పుడు తాను ఎంతో భావోద్వేగానికి లోనైనట్లు ఆమె తెలిపారు. తాను ఉత్తమ సాంస్కృతిక దుస్తులతో అవార్డు పొందానని గవర్నర్ కి తెలిపినప్పుడు, తెలంగాణ గవర్నర్ చేనేత గురించి ఆరా తీశారని ఆమె పేర్కొన్నారు. ఫిబ్రవరిలో పారిస్ లో జరిగే అంతర్జాతీయ మిసెస్ వరల్డ్ పోటీల్లో తాను పాల్గొంటున్నట్లు తెలిపారు. సినీ స్టార్స్ సమంత, ప్రియాంక చోప్రా తన రోల్డ్ మోడల్ గా చెప్పుకునే శ్రీమతి సుష్మ తెలంగాణ రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ముప్పిడి వెంకట్ రెడ్డికి కోడలు. శ్రీమతి సుష్మ జన్మస్థలం ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా చీరాల. గుంటూరు, విజయవాడ లో ఆమె విద్యాభ్యాసం పూర్తి చేసి, గుంటూరులోని ఒక ప్రైవేటు కళాశాలలో ప్రొఫెసర్ గా పని చేశారు. వివాహం అనంతరం తెలంగాణలో స్థిరపడిన ఆమె సాఫ్ట్వేర్ వృత్తిని వదిలి ఫ్యాషన్ రంగంలోకి ప్రవేశించారు. ఇద్దరు పిల్లల తల్లి అయిన శ్రీమతి సుష్మ 2024 మిస్సెస్ ఇండియాగా ఎంపిగా కావటం పట్ల చీరాల ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాల్యవివాహాల రహితంగా అన్నమయ్య జిల్లాను తీర్చిదిద్దాలి

**రాయచోటి జనవరి 31: ఉదయం న్యూస్**




అన్నమయ్య జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రత్యేక అధికారి సూర్యకుమారి ఐసిడిఎస్ అధికారులు, సూపర్వైజర్లను ఆదేశించారు.శుక్ర వారం రాయచోటి కలెక్టరేట్ నందలి పిజిఆర్ఎస్ హాలులో.... ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమీక్ష కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ శాఖలో నిర్వహిస్తున్న కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ప్రత్యేక అధికారి సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాల రైతు జిల్లాగా తీర్చిదిద్దేందుకు స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. జిల్లాలో అంగన్వాడి సేవలను మరింత పటిష్టవంతంగా నిర్వహించాలని చెప్పారు. కిషోర్ వికాసం కార్యక్రమానికి సంబంధించి అంగన్వాడి, పాఠశాలలు, కాలేజీలలో సఖి గ్రూపులను మరియు యువ గ్రూపులను ఏర్పాటు చేసి వారంలో ఒకరోజు గ్రూపులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. బాలికలు వారి సమస్యలను వారే పరిష్కరించుకునే విధంగా మహిళా సంరక్షణ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి గ్రూపు కి ఒక పీర్ గ్రూప్ లీడర్ ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి పథకాలను, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా బాత్రూములు, నీళ్ల సదుపాయం, విద్యుత్తు, ఇతర సదుపాయాలు సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. వాష్ కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా అమలు పరచాలని కోరారు. సమావేశంలో కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బాల్య వివాహాలను కట్టడి చేసేందుకు జిల్లాలో పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు ప్రత్యేక అధికారికి వివరించారు. గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఐసిడిఎస్ శాఖ అధికారులు సూపర్వైజర్లకు సూచించారు. ఇందులో కొన్ని సమాజ పరమైన సమస్యలు ఉన్నప్పటికీ సామాజిక బాధ్యతలో ఉన్నటువంటి సర్పంచ్, గ్రామ పెద్దలు, బాల్య వివాహ నిషేధ కమిటీల ద్వారా అవగాహన కల్పిస్తూ బాల్య వివాహాల వ్యవస్థను నిర్మూలించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో తగు సూచనలు జారీ చేశారు.అంతకు ముందుగా సమావేశం ప్రారంభంలోజిల్లాకు మొదటిసారిగా విచ్చేసిన జిల్లా ప్రత్యేక అధికారి సూర్యకుమారికి జిల్లా కలెక్టర్ స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సమావేశంలో మదనపల్లె, రాజంపేట సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, ఐసిడిఎస్ కర్నూలు రీజనల్ జాయింట్ డైరెక్టర్, జిల్లా ఐసిడిఎస్ అధికారిణి, జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి, ఐసిడిఎస్ సిడిపిఓలు,

# మూడు రోజులపాటు రథసప్తమి వేడుకలు వైభవం జరగాలి

**తొలిసారి హెలికాప్టర్ టూరిజం**

**హెలికాప్టర్ నిర్వహణపై సమీక్ష**

**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**శ్రీకాకుళం,: - అరసవిల్లి ఉదయం న్యూస్**



రథసప్తమి వేడుకలను జిల్లాలో మూడు రోజుల పాటు అంబరాన్ని తాకేలా నిర్వహించనున్న వేడుకలలో భాగంగా తొలిసారి హెలికాప్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు.జిల్లా కలెక్టరెట్ సమావేశం మందిరంలో శుక్రవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమావేశం నిర్వహించారు. రథసప్తమి ఉత్సవాలను మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఘనంగా శోభ యాత్ర, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు ప్రారంభమవుతాయని, మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, కర్రసాము, సంగిడీలు, ఎద్దుల బండ్ల పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ వంటి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామని, అలాగే డచ్ బిల్డింగ్ వద్ద క్రాకర్స్ షో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో హెలికాప్టర్ నిర్వాహకులకు సైట్ చూపించడం జరిగింది. హెలికాప్టర్ నిర్వహణకు సంబంధించి చేపట్టవలసిన భద్రాతా చర్యలపై సమీక్షించారు. నిర్వహణకు సంబంధించి నిబంధనల విధిగా పాటించాలన్నారు. వెబ్సైట్ లో టికెట్ బుకింగ్ అందుబాటులో ఉండేలా చూడాలన్నారు, అలాగే ఎటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. టికెట్ తీసుకున్న యాత్రికులు ఎలా హెలిపేడ్ కి చేరుకోవాలి, వారికి వేచి ఉండేందుకు కావలసిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎపిఈపిడిసిఎల్ డచ్ బిల్డింగ్ వద్ద విద్యుత్ అందుబాటులో ఉండేలా, అలాగే మునిసిపల్ అధికారులు పరిసరాలు పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి ప్రత్యూష, డ్వామా పి డి సుధాకర్ రావు, కొవ్వాడ ప్రత్యేక ఉప కలెక్టర్ లక్ష్మణరావు, జిల్లా విపత్తు నివారణ అధికారి మోహన రావు, ఎ ఈ సురేష్ సంబంధిత అధికారులు సిబ్బంది

# జంతువుల సంరక్షణ అందరి బాధ్యత

**భీమవరం :ఉదయం న్యూస్**




జంతువులను ప్రేమించడం మానవత్వమని, జంతువులను పరిరక్షించుకోవడం మానవ ధర్మమని జిల్లా పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డా జావర్ హుస్సేన్ అన్నారు. జిల్లా జంతు సంక్షేమ సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలోబ్రౌనింగ్ జూనియర్ కళాశాలలో జంతు సంక్షేమ పక్షోత్సవాల ముగింపు లో భాగంగా సదస్సు ర్యాలీ నిర్వహించారు. డా జావర్ హుస్సేన్ మాట్లాడుతూ జంతువుల సంరక్షణ అందరి బాధ్యత అని, జంతువుల సంక్షేమంకోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తెచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడూ తప్పక తెలుసుకోవాలన్నారు. జంతువులు, పక్షులను, నీటిలో జీవించే జీవులను హింసించినా చట్టప్రకారం జంతుసంక్షేమబోర్డు శిక్షిస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా ఎలీషా మాట్లాడుతూ జంతువుల పట్ల జాలి, దయ, కరుణ చూపాలని, ఆహారం, తాగునీరు అందించాలన్నారు. పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రోగనిరోధక మాత్రలు వేయించాలన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జాతీయ పక్షిగా నెమలిని 1963లో జనవరి 31న ఎంపిక చేసారని, జంతువుల సంరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. అనంతరం పట్టణ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సుధాకర్, ప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు. %జ

# బద్వేలు గోపవరం మండలాల పరిధిలోని ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు కేటాయించాలి - సిపిఐ ఎమ్ ఎల్ లిబరేషన్ పార్టీ డిమాండ్

**బద్వేల్ పట్టణం చుట్టుపక్కల ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని బద్వేల్ ఆర్డీవో వినతి పత్రం సమర్పించిన లిబరేషన్ పార్టీ జిల్లా నాయకులు**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేల్ గోపవరం మండలాల పరిధిలో ఆక్రమణకు గురైన అత్యంత విలువైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఎన్టీఆర్ గృహ లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు బద్వేల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్డిఓ చంద్రమోహనకి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు సంగటి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ బద్వేల్ పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న సమయంలో పట్టణానికి చుట్టుపక్కల ఉన్న బద్వేలు, గోపవరం మండలాల్లోని అనేక అత్యంత విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయని, ఈ విషయాలన్నిటినీ పూర్వ అధికారులకు ఎన్నిసార్లు తెలియజేసిన ఫలితం లేదని కనీసం ఇప్పటి అధికారులైన తక్షణమే స్పందించి ప్రధాన రహదారులను ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించి, ఆయా భూములను కూటమి ప్రభుత్వం చేపడుతున్న ఎన్టీఆర్ గృహ సముదాయాలకు కేటాయించాలని కోరారు. అలాగే బద్వేలు గోపురం మండలాల పరిధిలో జరిగిన భూ అవకతవకలపై ఆర్డీవో గారి దృష్టికి తీసుకురావడం జరిగిందని వారు తెలిపారు బద్వేల్ నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాలలో మరియు సరిహద్దులుగా ఉన్న ప్రకాశం నెల్లూరు ప్రాంతాల ప్రజలు ఉపాధి లేక దినదినాభివృద్ధి చెందుతున్న బద్వేల్ పట్టణానికి వేల సంఖ్యలో బతుకుతెరువు నిమిత్తం వస్తున్నారని అలాగే ఇటీవల సెంచరీ పరిశ్రమ ఏర్పాటు అయిన తర్వాత వలసలు మరింత పెరిగాయని తెలిపారు. పట్టణం చుట్టుపక్కల స్థలాల విలువ లక్షల రూపాయలు పలుకుతుండడంతో తాము కష్టపడి సంపాదించుకున్న కొద్దిపాటి డబ్బుతో స్థలాలను కొనుగోలు చేయలేక వేలకు వేల రూపాయలు బాడుగలు చెల్లించుకోలేని పరిస్థితుల్లో నేడు కార్మికులు పేద ప్రజలు ఉన్నారని, నేటి కూటమి ప్రభుత్వం ఇండ్లు లేని పేదలకు ఇంటి స్థలంతో పాటు గృహ నిర్మాణం కూడా చేసి ఇస్తామని ప్రకటించడంతో వేలాదిమంది అర్హులైన పేదలు దరఖాస్తులు చేసుకుని ఆశగా ఎదురుచూస్తున్నారని వారుతెలిపారు. ఇప్పటికే ఈ రెండు మండలాల పరిధిలోని అనేక విలువైన ప్రభుత్వ భూములు కబ్జాదారులు కోరల్లో చిక్కుకొని ఉన్నాయని అలాంటి వాటిలో గోపవరం మండల పరిధిలోని గోపవరం గ్రామ రెవెన్యూ పొలం 1557,188 సర్వే నెంబర్లలో సుమారు పదహారు ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని అలాగే బద్వేల్ మండలం గుంతపల్లె పంచాయతీ పొలం 948/1,2,4 మరియు958/2 సర్వే నెంబర్లలో సుమారు 60 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని ఈ భూములను ప్రస్తుతం కొంతమంది ఆక్రమించుకోవాలనే ప్రయత్నం చేస్తున్నారని కావున తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఈ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకొని అర్హులైన లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహ సముదాయాల ఇంటి స్థలాలకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు జకరయ్య, చంద్రమోహన్ రాజు ఏరియా నాయకులు అనిల్, కే బాబు,జయరామరాజు, చంద్రపాల్, మేరుగచెన్నయ్య, గాయాల చెన్నయ్య,లూకయ్య, నారాయణ, ఈశ్వర్, తరుణ్ శాంసన్ నరసింహులు తదితరులు పాల్గొన్నారు

# పొట్టిగారిపల్లి లో లేగ దూడల కార్యక్రమం మహోత్సవం..

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



కడప జిల్లా బద్వేల్ మండల పరిధిలోని పొట్టిగారిపల్లి గ్రామంలో శుక్రవారం న రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధక శాఖ,ఆంధ్ర ప్రదేశ్ పశు గణాభివృద్ధిసంస్థ ఆధ్వర్యంలో జాతీయ కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమము లో 37 కృత్రిమ గర్భదారణ ద్వారా పుట్టిన దూడలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దూడలను పరిశీలించి ఆరోగ్యవంతంగా ఉండే మొదటి బహుమతి రెండో బహుమతి మూడో బహుమతి దూడల యజమానులకు అందజేశారు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా రైతులకు కూడా బహుమతులతో ప్రోత్సహించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ శారదమ్మ జిల్లా పశు సంవర్ధక అధికారి ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ పశువులలో ఎదకు రావడానికి, ఎద లక్షణాలు వాటి ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం డాక్టర్ రమణయ్య ఉప సంచాలకులు మాట్లాడుతూ లింగ నిర్ధారిత వీర్యం వల్ల ఉపయోగాలు వాటిని విరివిగా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు మరియు పశువులలో మేలైన యాజమాన్య పద్ధతులు, ఎడాదికి ఒక దూడ ప్రాముఖ్యతను వివరించారు.కడప డి ఎల్ డి ఏ డా? శరత్ కుమార్, మాట్లాడుతూ ప్రభుత్వం 1350 రూపాయలు ధర నిర్ణయించి లింగ నిర్ధరిత వీర్యం ప్రవేశపెట్టారు. సబ్సిడీ రూ౹౹ 850/- రైతు 500 చెలిస్తే లింగ నిర్ధారిత వీర్యం అందిస్తోంది. వాటి ప్రాముఖ్యతను రైతు సోదరులు ఉపయోగించుకోవాలన్నారు. డా? పవన్ కుమార్ మాట్లాడుతూ లేగ దూడల సంరక్షణ, దూడల యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. డా? హేమలత మాట్లాడుతూ పశువులలో వచ్చే గర్భకోశవ్యాదులు,దూడల పెంపకం లింగనిర్ధారణ వీర్యం వల్ల లాభాలను వివరించారు మరియు పశువులలో వచ్చే వ్యాధులు నివారణ చర్యలు గురించి వివరించారు. ఈ కార్యక్రమములో పశుసంవర్ధక సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొనారు...

# పదేళ్ల పాలనలో అన్నదాతల ఉసురు పోసుకున్నది మీరు.

**ఉదయం న్యూస్ వనపర్తి**

**తూడి మేగారెడ్డి వనపర్తి ఎమ్మెల్యే.**



నేడు కమిటీల పేరుతో కహానీలు చెప్పడం కరెక్ట్ కాదు. అనర్హులను కమిటీ చైర్మన్గా నియమించి శవరాజకీయాలు చేయడం విడ్డూరం. ఒక లక్ష రుణమాఫీని పదేళ్లపాటు చేస్తే అది మిత్తిలకే సరిపోయింది. తీసుకున్న ఆ అప్పు అట్లాగే ఉంది బ్యాంకులలోకేవలం రైతుబంధు ఇస్తున్నామనే నెపంతో రైతులకు ఇచ్చే రాయితీ లను ఎత్తివేశారు అన్నదాతలకు సబ్సిడీతో ఇచ్చే స్ప్రింక్లర్ లేవు, డ్రిప్పు పైపులు లేవు, వేరుశనగ విత్తనాలు లేవు, వరి విత్తనాలు లేవు, రోటవేటర్ లేదు, కల్టివేటర్ లేదు, ఇట్లా రాయితీపై ఇచ్చే వాటన్నింటిని ఎత్తివేసి మేము రైతుబంధిస్తున్నామని జబ్బలుచర్చుకున్నారు మీరు ఇచ్చిన రైతుబంధు కంటే రైతులకు రాయితీపై వ్యవసాయ ఉపకరణాలు విత్తనాలు, ఇచ్చి ఉంటే ఇంకెంతో మేలు జరిగేది. ప్రధాన కాలువలకు బొక్కలు పెట్టి గ్రామ గ్రామానికి సాగునీరు అందించామని ఊదరగొట్టారు..... చివరకు వరి పండించొద్దనివరి వేస్తే ఉరి అని, చివరి ధాన్యం కొనుగోలు చేయమని, కేవలం సన్న రకాలే పండించాలని రైతులను నానా రకాలుగా ఇబ్బంది పెట్టారు. మర్చిపోయారా...నాడు కౌలు రైతులకు రైతుబంధు కావాలని అడిగితే పోలీసులతో కొట్టించిన ఘనత మీది కాదాకొండలకు, గుట్టలకు, రోడ్లకు, వెంచర్లకు, పెట్రోల్ పంపు లకు అడ్డమైన వాటికి రైతుబంధు ఇచ్చి ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచుకున్నది మీరు కాదా.ఎరువుల కోసం రైతులు లైన్లో నిలబడి గుండెపోటుతో మరణిస్తే సినిమా టికెట్ల కోసమైతే లైన్లో నిలబడలేరా ఇది అంతకన్నా కష్టమా అని మాట్లాడిన నీతిమంతులు నేడు వేదాలు వల్లించడం హాస్యాస్పదంఅధికార మదంతో నాడు అధికారం కోల్పోయి కడుపు మంటతో నేడు రైతులను రెచ్చగొట్టడం తప్ప మీరు ఏమీ చేయలేరు అనేది అందరికీ అర్థం అయిపోయింది,ఇందిరమ్మ రాజ్యంలో..

నేడు ఇందిరమ్మ రాజ్యంలో భారత దేశ చరిత్రలోనే నిలిచిపోయేలా ఏకకాలంలో 2లక్షల రుణమాఫీ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.BRS హయాంలో నిలిపివేసిన రాయితీ పనిముట్లను, రాయితీ విత్తనాలను, రాయితీ స్పింకులర్లను, రాయితీ డ్రిప్పు పైపులను ఇలా అన్నదాతలకు అందించే ప్రతి వాటిపై సబ్సిడీ అందజేస్తుంది నేడు కాంగ్రెస్. ప్రభుత్వం రైతు పండించిన పంటకు మద్దతు ధర కల్పిస్తూ క్వింటాలకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది రేవంత్ సర్కార్ వ్యవసాయానికి, ఇంటికి.. వాడుకునే విద్యుత్తు పూర్తిగా ఉచితం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.రూ.12 వేల రైతు భరోసా పంట పెట్టుబడి.భూమి లేని నిరుపేదలకు సైతం 12 వేల రూపాయల పంట పెట్టుబడి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. ఇచ్చిన మాటకు కట్టుబడి అన్నదాతలను గుండెల్లో పెట్టుకుని చూసుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. నేడు కమిటీల పేరుతో BRS చేసే శవ రాజకీయాలకు తెలంగాణ రైతాంగం మోసపోయే పరిస్థితిలో లేరు.

# సుందరయ్య కాలనీ నివాసులను దొంగ పట్టాదారుల నుండి కాపాడండి.

**నకిలీ పట్టాలు సృష్టిస్తున్న ముఠాను అరెస్టు చేయాలి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



బద్వేలు పట్టణం సుందరయ్య కాలనీ నందు నకిలీ పట్టాదారుల దౌర్జన్యాలను అరికట్టాలని, దొంగ పట్టాలు తయారు చేస్తున్న ముఠా సభ్యులను అరెస్టు చేయాలని కోరుతూ పాత్రికేయుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సుందరయ్య కాలనీ వాసులైన సగిలి అంబేద్కర్, కుంభగిరి పుల్లయ్య,ఇండ్ల చంద్రకళ,చుప్పల వెంకట రమణ లు సంయుక్తంగా మాట్లాడుతూ....బద్వేలు మున్సిపాలిటీ 18 వ వార్డు పుచ్చలపల్లి సుందరయ్య కాలనీ సిపిఎం భూ పోరాటం ద్వారా పేదలందరం స్వచ్ఛందంగా నివాసాలు ఏర్పరచుకొని దాదాపు 25 సంవత్సరాలు అవుతున్నదని గడచిన 25 సంవత్సరాలుగా కాలనీలోనే స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని ఇక్కడే సంసారాలు ఉంటున్నామని, కాలనీ ఏర్పాటు దశలో ఈ స్థలం నివాసాలకు యోగంగా లేదని, రాళ్లూరప్పల మధ్య విష సర్పాల నడుమ జీవనం సాగిస్తూ, మౌలిక సౌకర్యాలు లేక అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కొనవచ్చు దుర్భరమైన జీవనాలను సాగిస్తూ, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన పోరాటాల ద్వారా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో మేము నివాసం ఉన్న ఇండ్లకు డోర్ నెంబర్లు, కరెంటు మీటర్లు ఏర్పాటు చేసుకొని అనేక సంవత్సరాలుగా పన్నులు చెల్లిస్తూ సంబంధిత స్థలంలో మేము అనుభవంలో ఉన్నాము. ప్రస్తుతం మా కాలనీలో బ్రహ్మ సాగర్ మంచినీటి పైపులైన్లు, సిమెంటు రోడ్డులు, వీధి దీపాలు ఏర్పడి అభివృద్ధి చెందుతూ ఉండడంతో కడప నగరంలో నివాసముంటున్న షేక్ చాంద్ బాషా సెల్ నెంబర్:-9440229617 అనే వ్యక్తి నాకు సదరు కాలనీలో 8 పట్టాలు ఉన్నాయని కొందరు రౌడీలను వెంటవేసుకొని మా ఇండ్ల పైకి తీసుకొని వచ్చి మహిళలు, ముసలి వాళ్ళని కూడా చూడకుండా

ఇష్టం వచ్చినట్లు అసభ్యకరంగా మాట్లాడుతూ ఈ స్థలాలు ఖాళీ చేయాలని, మా ఇంటి నిర్మాణాలను జెసిబి లతో కూల్చివేస్తామని , మీరు కానీ ఖాళీ చేయకపోతే మిమ్మల్ని చంపేస్తామని బెదిరిస్తూ ప్రతినిత్యం భయాందోళనకు గురి చేస్తున్నారు. గతంలో బద్వేలు పట్టణంలో దొంగ పట్టాలను తయారు చేసే ముఠాను గుర్తించి కేసులు నమోదు కూడా చేసి కొంతమందిని అరెస్టులు కూడా చేశారని అరెస్టు చేయకుండా తప్పించుకొని తిరుగుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసి గత 25 సంవత్సరాలుగా స్థిర నివాసాలు ఉన్న మాకు న్యాయం చేయవలసిందిగా ప్రభుత్వ అధికారులను కోరుచున్నాము.

# తుపాకీతో కాల్చుకొని తణుకు ఎస్ఐ ఆత్మహత్య




పశ్చిమ గోదావరి జిల్లాలో సర్వీస్ తుపాకీతో కాల్చుకున్ని ఎస్ఐ ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో మృతిచెందిన ఎస్ఐను ఏజీఎస్ మూర్తిగా గుర్తించారు. కాగా, ఇటీవల ఎస్ఐ సస్పెండ్ అయిన కారణంగానే ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. పశ్చిమ గోదావరి జిల్లాలో తుపాకీతో కాల్చుకొని ఎస్ఐ ఏజీఎస్ మూర్తి శుక్రవారం ఉదయం ఆత్తహత్య చేసుకున్నారు. ప్రస్తుతం ఆయన తణుకు రూరల్ ఎస్ఐగా పనిచేస్తున్నారు. కాగా, ఇటీవల ఏజీఎస్ మూర్తి పలు ఆరోపణలు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఆయనను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీసు స్టేషన్కు వచ్చిన ఆయన సర్వీస్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనంతరం, సిబ్బంది 108 వాహనంలో ఎస్ఐ మృతదేహాన్ని తణుకు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విద్యార్థుల ఫోన్లకే:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఇంటర్మీడియట్? విద్యార్థుల ఫోన్లకే హాల్? టికెట్లు రానున్నాయి గతంలో కేవలం కాలేజీలకే హాల్? టికెట్లను బోర్డు పంపించేది. ఆ తర్వాత వెబ్?సైట్?లో పెట్టి డౌన్?లోడ్? చేసుకోవాలనే వారు. ఇప్పుడు విద్యార్థులు ఇచ్చిన ఫోన్? నంబర్?కు నేరుగా హాల్? టికెట్? లింక్?ను ఇంటర్? బోర్డు పంపించనుంది. ఆ లింక్?లో డౌన్?లోడ్? చేసుకొని ప్రింట్? తీసుకోవాలని ఓ అధికారి తెలిపారు. ఏవైన సందేహాలుంటే కాలేజీ సిబ్బందిని అడిగి తెలుసు కోవాలన్నారు. డౌన్లోడ్ చేసుకునేందుకు సమస్యలు తలెత్తితే కళాశాలకు వచ్చి సమస్య తెలియజేయాలన్నారు.

శుక్రవారం నుండి ఇంటర్? ఫస్ట్? ఇయర్? విద్యార్థులకు ఇంట ర్నల్? పరీక్షలు జరుగుతు న్నందున ఇప్పటికే హాల్? టికెట్లను విద్యార్థులకు పంపించారు. సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఫిబ్రవరి 3 నుంచి ప్రాక్టికల్స్ ఉన్నాయి. వారి కూడా త్వరలోనే పంపిస్తామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో సుమారు 9.50 లక్షల మంది విద్యార్థులు మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు.

# సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రహదారి భద్రతను పాఠ్యాంశంగా తీసుకోవడం జరుగుతుంది

రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాంప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలి.ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే కఠిన చర్యలుడ్రైవింగ్ లైసెన్స్ క్యాన్సల్

సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

శుక్రవారం హెచ్ఎండిఏ గ్రౌండ్స్ ఎన్టీఆర్ మార్గ్ లో రోడ్డు భద్రత అవగాహన నెక్లెస్ రోడ్ నుంచి ప్లాజా వరకు నిర్వహించిన వాకథన్ కార్యక్రమం ను జెండా ఊపి ప్రారంభించి వాగథన్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని అన్నారు. రహదారి భద్రత మన అందరి బాధ్యత సమాజిక బాధ్యతగా రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తా మని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి రహదారి భద్రత ను పాఠ్యాంశంగా తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు రక్షించాలని అన్నారు.

రోడ్డు భద్రత మాసోత్సవాలు జనవరి 1 నాడు ముఖ్యమంత్రి హెల్మెట్ ధరించి ప్రారంభించిడం జరిగిందన్నారు. దాదాపు 15 లక్షల మంది విద్యార్థులను ప్రజలను భాగస్వామ్యం చేసి 33 జిల్లాల్లో అనేక కార్యక్రమాలు చేసిన రవాణా శాఖ అధికారుల కు మంత్రి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైతే ప్రమాదాలు జరిగే ప్రాంతాలు బ్లాక్ స్పాట్స్ లను ప్రాంతాలు గుర్తించి వాటిని తొలగించి అక్కడ రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రభుత్వం చూస్తుందన్నారు.

రహదారి భద్రత రాబోయే కాలంలో విద్యార్థులు చదువు కోవడానికి పాఠ్యాంశం పెట్టే కార్యక్రమం తెలంగాణ ప్రభుత్వం చూస్తుందన్నారు.

రవాణా శాఖ అధికారులు, ట్రాఫిక్ రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

చట్టంలో ఎవరైతే ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘిస్తారో వాళ్ళకి భవిష్యత్ లో లైసెన్స్ లేకుండా రవాణా శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు.

అవగాహన కల్పించిన తరువాత కూడా ట్రాఫిక్ రూల్స్ పాటించక పోతే ట్రాఫిక్ పోలీస్ సహకారంతో కఠిన నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. నిబంధనలు ఉల్లగించి ప్రాణాలు పోవడానికి కారకులైన వారిని ఒక దోషి గా నిలబెట్టే ప్రచారం చేసే కార్యక్రమాన్ని తీసుకుంటామన్నారు.

ప్రచారం సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత లో ప్రజలు భాగస్వామ్యం అయితే ప్రమాదాలు నివారించ వచ్చని మంత్రి తెలిపారు. వాహనాలను అందరూ జాగ్రత్తగా నడపాలని సూచించారు.

రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా 2025 మహత్సవాలు గతంలో ఎప్పుడూ లేని విధంగా 33 జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీ, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారని, రోడ్డు భద్రత మహోత్సవం పండగ లాగ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది భాగస్వామ్యం అయ్యారన్నారు. దేశంలో వేరే రాష్ట్రాలలో పోలిస్తే తెలంగాణ లోనే బాగా చేయడం జరిగిందని తెలిపారు. దేశంలో 2024 సంవత్సరంలో 5 లక్షల 70 వేల రహదారి ప్రమాదాలు జరిగాయని 1లక్ష 68,491 మరణాలు సంభవించాయని 4,43,366 మంది గాయాల పాలయ్యారని తెలిపారు. 2024 సంవత్సరంలో తెలంగాణలో 26 వేల రోడ్డు ప్రమాదాలు సంభవించగా 7700 మంది ప్రాణాలు కోల్పోగా 20,000 మంది గాయాల పాలయ్యారని తెలంగాణలో రోజుకు సగటున 18 మరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి సేఫ్ డ్రైవర్స్ కార్యక్రమాన్ని 4 ఇ విద్యా ఎడ్యుకేషన్, అమలు ఇన్విరోమెంట్ ఇంజనీరింగ్, అత్యవసర సేవలు తెలంగాణలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి స్కూల్ లో ట్రాఫిక్ చిల్డ్రన్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ విజయ రెడ్డి, రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రవాణా శాఖ జాయింట్ కమిషనర్లు, ఎన్సిసి, ఎన్ వై కే, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్న హుండీల లెక్కింపు

**ఉదయం న్యూస్ రాజు శ్రీశైలం**



శుక్రవారం రోజు జరిగిన హుండీల లెక్కింపు ద్వారా శ్రీశైల దేవస్థానానికి రూ.2,59,68,400/- నగదు రాబడిగా లభించింది. ఈ హుండీ ఆదాయాన్ని భక్తులు గత 22 రోజులలో (09.01.2025, 30.01.2025 ) సమర్పించడం జరిగింది.ఈ నగదుతో పాటు 64 గ్రాముల 200 మిల్లీగ్రాముల బంగారం, 3కేజీల 170 గ్రాముల వెండి లభించాయి.అదేవిధంగా యుఎస్ఏ డాలర్లు- 590, చైనా యువాన్స్- 100, సౌదీ అరేబియా రియాల్స్ %-% 5, కువైట్ దినార్సు - 2, కెనడా డాలర్లు- 10, యూఏఈ దిర్హమ్సు - 1090, సింగపూర్ డాలర్లు -14, ఖత్తారు రియాల్స్ - 1, యూరోస్ - 5, మలేషియా రింగిట్స్ - 23, యూకే ఫౌండ్స్ 45, ఆస్ట్రేలియా డాలర్లు %-% 240, రష్యా రూబెల్స్ -30 మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమములో దేవస్థానం అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నా ఆర్యవైశ్యుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందిపెనుగొండ శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినం సందర్భంగా అమ్మవారిని దర్శించున్న సీఎం చంద్రబాబుఅమ్మవారికి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పణ అనంతరం గురుపీఠం నిర్మాణానికి శంకుస్థాపనపశ్చిమగోదావరి/లిపెనుగొండ, :- పెనుగొండ శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ ఆలయానికి 2,600 ఏళ్ల చరిత్ర ఉందని, అమ్మవారిని వేడుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకమన్నారు. పశ్చిమ గోదావరిజిల్లా పెనుగొండలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని సీఎం చంద్రబాబు శుక్రవారం దర్శించుకుని పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం అందించారు. స్త్రీల ఆత్మగౌరవాన్ని చాటిచెప్పిన కలియుగ పార్వతీదేవిగా అమ్మవారిని భక్తులు కొలుస్తారు. అహింస, ఆత్మ త్యాగం, శాంతి, ధర్మ నిరతికి ప్రతిరూపం అమ్మవారని దేశవ్యాప్తంగా ఆర్య వైశ్యులతో పాటు అన్ని వర్గాల ప్రజలు అమ్మవారిని కొలుస్తారని ఆర్యవైశ్యుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేవుని వరం వాసవీ మాత దర్శనం భగవంతుని ఆశీస్సులతో పెనుగొండ పాలకులైన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి జన్మించిందని గుణవంతురాలైన వాసవిమాత సమాజం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించేవారని రాజమహేంద్రవరాన్ని పాలించిన విష్ణువర్ధనుడు అనే రాజు వాసవీ అమ్మవారిని పెళ్లిచేసుకోవాలని భావించి ఆమె తల్లిదండ్రులను సంప్రదించారు. అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఈ పెళ్లికి నిరాకరించారు. ఆగ్రహించిన విష్ణువర్ధనుడు దుర్భాషలాడాడు. తన వల్ల హింస జరగకూడదని, శాంతిని కాపాడాలనే సదుద్దేశంతో అమ్మవారు సహా 102 మంది గోత్రికులు ఆత్మార్పణ చేశారు. అనంతరం, మహిషాసుర మర్ధిని ఆలయంలో అమ్మవారి రూపంలో వాసవి దేవి దర్శనమిచ్చారని అప్పటినుంచి ఆర్యవైశ్యులు అమ్మను దేవతగా కొలుస్తున్నారని దేశవ్యాప్తంగా వాసవిమాతకు ఆలయాలు ఉన్నాయని ఆలయంలో 90 అడుగుల అమ్మవారి విగ్రహం ప్రతిష్టించారని ఏడు అంతస్తుల గాలిగోపురం కట్టారని ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేసేందుకు ముందుకొచ్చిన దాతలను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందిరికీ మంచి జరగాలివైశ్యులు నీతి, నిజాయితీలతో వ్యాపారం చేస్తారు. సంపాదించిన డబ్బులో కొంత ప్రజాసేవకు వినియోగిస్తారని ఒకప్పుడు చిరు వ్యాపారాలకే పరిమితమైన వైశ్యులు ఇప్పుడు పెద్ద వ్యాపారాలు చేస్తున్నారన్నారు. అమ్మవారి ఆశీస్సులతో అందరికీ మంచి జరుగుతుంది. దేశంలోనే తొలిసారిగా వాట్సాప్ గవర్నెన్స్ ప్రారంభించామని 161 ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని ప్రజలంతా సుఖ, సంతోషాలతో ఉండాలన్నదే నా ధ్యేయం. స్వర్ణాంధ్ర విజన్ -2047 లక్ష్య సాధనలో ఆర్య వైశ్యులు కూడా భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు .

## విద్యార్థులు నిరంతరం నేర్చుకుంటూ ముందుకు సాగాలి:కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



విద్యార్థులు నిరంతరం క్రమశిక్షణతో నేర్చుకుంటూ తమకంటూ ఒక బ్రాండ్ సృష్టించుకునేలా ముందుకు సాగాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో బ్రైట్ చైల్డ్ ఫౌండేషన్ నిర్వాహకులు 8 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్కారు బడుల్లో చదివి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు.

మన ఆర్థిక నేపథ్యాలు ఎలా ఉన్నా. చదువును నమ్ముకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కోఆర్డినేటర్ అశోక్, హెచ్ఎం రాజేందర్, ఫౌండేషన్ సభ్యులు సూర్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా డబ్బులు వేయండి:

**ఇది కొనసాగుతున్న పథకమే ఎన్నికల కోడ్ సాకుతో రైతుల పొట్టకొట్టకండి..? కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఎన్నికలు గ్రాడ్యుయేట్లు టీచర్లకే పరిమితం రైతు భరోసాతో ఎన్నికలను ప్రభావితం చేసే అవకాశమే లేదు ఇప్పటికే ఏడాది రైతు భరోసా సొమ్ము ఎగొట్టారు, అసలే అన్నదాతలు తీవ్రమైన ఇబ్బందుల్లో ఉన్నారు ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్స్ లో వేయాల్సిందే
రేషన్ కార్డులు అర్హులందరికీ ఇవ్వాల్సిందే
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీల అకౌంట్స్ లో వేయాల్సిందే,
ఎన్నికల కోడ్ సాకుతో ఆపితే ఊరుకునేది లేదు
ప్రభుత్వ చేతకానితనాన్ని ఎన్నికల కోడ్ తో ముడి పెట్టొద్దు?
ఇండ్ల లబ్ధిదారుల ఎంపికను కొనసాగించండి
అవసరమైతే బీజేపీ పక్షాన ఎన్నికల సంఘానికి లేఖ పంపిస్తాం..
తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించండి
అవసరమైతే అందరం కలిసి ఎన్నికల సంఘానికి విజప్తి చేద్దాం. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ డిమాండ్

# నెల్లూరులో జరిగే సిపిఐ(ఎం) రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయండి.

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 27వ మహాసభలు ఫిబ్రవరి 1, 2, 3 తేదీలలో నెల్లూరు నగరంలో జరుగుతున్న నేపథ్యంలో రాష్ట్ర సమగ్ర అభివృద్ధికై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నంద్యాల జిల్లా,కడప జిల్లాల జీపు జాత బృందాల సభ్యులు అన్వేష్, మనోహర్, చాంద్ బాషా, భైరవ ప్రసాద్, రమణయ్య, సురేష్ బాబు, ఐ. యన్.సుబ్బమ్మ, లక్ష్మీదేవి, నాగరాజు, నాయక్, నరసింహ, బాల వెంకట్, త్యాగరాజు లు నేడు బద్వేలు పట్టణానికి చేరుకోవడంతో సిద్ధవటం రోడ్డు లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఫారెస్ట్ కార్యాలయం వద్ద ఘన స్వాగతం పలికి పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి ఎన్జీవో కాలనీ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందిఈ సందర్భంగా సిపిఎం కడప జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్వేష్, నంద్యాల జిల్లా నాయకులు నాగరాజు లు సంయుక్తంగా మాట్లాడుతూ.... సిపిఎం 27వ రాష్ట్ర మహాసభల సందర్భంగా ఈనెల 30 తేదీ కడప ఉక్కు- ఆంధ్రుల హక్కు నినాదంతో రాష్ట్ర జీపు జాతలు జమ్మలమడుగు నుంచి 1 జాత, నంద్యాల నుండి ఒక జాత ప్రారంభమై కడప, నంద్యాల జిల్లాలోని ప్రజలను చైతన్య పరుస్తూ నేడు బద్వేలు ప్రాంతానికి చేరుకోవడం జరిగిందని, రాష్ట్ర విభజనలో భాగంగా సేయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని విభజన చట్టంలో పొందుపరి చినప్పటికీ కడప ఉక్కు పరిశ్రమ నిర్మాణ పనులు పాలకులు మారినప్పుడల్లా శిలాఫలకాలు వేస్తున్నారే తప్ప నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని, వెనుకబడిన ప్రాంతాలలోనే భారీ పరిశ్రమలను నిర్మించి నిరుద్యోగ యువతీ- యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాల సామాజిక బాధ్యత అని భారత రాజ్యాంగం ఆదేశించిన, దేశంలోనే అత్యంత కరువు పీడిత ప్రాంతమైన రాయలసీమ నడిబొడ్డు కడప జిల్లాలో భారీ ఉక్కు పరిశ్రమ నిర్మించడానికి వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఇనుప ఖణిజా నిక్షేపాలు, సున్నపురాయి, నిక్కెల్, డోలమైట్ వంటి ఎన్నో ఖనిజాలు ఈ ప్రాంతంలో పుష్కలంగా అందుబాటులో ఉన్నాయని, కూత వేటు దూరంలోనే ఆర్టీపిపి భారీ విద్యుత్ థర్మల్ కేంద్రం, గండికోట, మైలవరం జలాశయాలు, హైవే రోడ్లు, రైల్వే లైన్లు, నెల్లూరు కృష్ణపట్నం ఓడరేవులు అన్ని అందుబాటులో ఉన్నా కానీ ఉద్దేశపూర్వకంగానే ఎన్డీఏ భాగస్వాములైన నరేంద్ర మోడీ,చంద్రబాబు నాయుడు ప్రభుత్వాలు శిలాఫలకాలు వేసి మొండి చేయి చూపించాయని, 2019 అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రెండుసార్లు శంకుస్థాపన చేసి నిర్మించకుండా ప్రజలను మోసం చేశారన్నారు. రాయలసీమ ప్రాంతంలో ఉపాధి పరిశ్రమలు చాలా అవసరం అని, పరిశ్రమల ద్వారానే ఈ ప్రాంత అభివృద్ధి సాధ్యమని అందుకు రానున్న కాలంలో సిపిఎం నిర్వహించే పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శ్రీను పట్టణ కమిటీ సభ్యులు చిన్ని, షరీఫ్ ,సుబ్బరాయుడు,రాయప్ప, కైరుణ్ బీ,అనంతమ్మ, మోక్షమ్మ శాఖ కార్యదర్శులు మురప్రసాద్,బాలమ్మ సిపిఐ (యం.యల్) లిబరేషన్ పార్టీ పట్టణ నాయకులు సంగటి చంద్రశేఖర్, చంద్రమోహన్ రాజు, జకరయ్య,అనిల్, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

> కడప జిల్లాలో సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ నిర్మించాలి.
> రాష్ట్ర విభజన చట్టం హామీలు అమలు అయ్యేంతవరకు పోరాటాలు కొనసాగిస్తాం.
> జిల్లా సమగ్ర అభివృద్ధికై చేపట్టిన జీపు జాత కు బద్వేల్ లో ఘన స్వాగతం

# పేదలు నివాసం ఉన్న కాలనీ సిసి రోడ్లు వేయండి...సిపిఐ

**దిద్దిచేను కొట్టాల, పార్వతి కొండ కాలనీవాసుల కనీస సౌకర్యాలు తీర్చండి సీపీఐ**

**పత్తికొండ నూర్: ఉదయం న్యూస్**



పత్తికొండ పట్టణ శివారంలో ఉన్న దిద్దీసేన్ కాలనీ. వి కె. ఆదినారాయణ రెడ్డి నగర్. పార్వత కొండ కాలనీలో ఇంటి నెంబర్లు సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు జల్జీవన్ పథకం కింద త్రాగునీటి కొళాయిలు ఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహించారు
పత్తికొండ పేదల నివాసమున్న కాలనీలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు ఇంటి నంబర్లు ఇవ్వాలని శుక్రవారం రోజు స్థానిక చదువులు రామయ్య భవన్ నుండి వందలాది మందితో పత్తికొండ గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమావేశానికి దూసుకొని పోయి సమావేశం జరుగుతున్న ప్లేస్ లో గంటసేపు దిగ్బంధించి సమస్యల పట్ల సిపిఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ .మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలో గత 15 సంవత్సరాల కిందట ఇంటి స్థలం లేని నిరుపేదలకు ఇంటి స్థలం కొరకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం చేసి నిరుపేదలకు స్థలాలు ఇచ్చి మూడు కాలనీలు ఏర్పాటు చేయడం జరిగినది. వీకే ఆదినారాయణ రెడ్డి నగర్. పార్వతి కొండ కాలనీ .దిద్ది సేన్ కాలనీ. ఏర్పాటుచేసి పేద ప్రజలు కొట్టాలేసుకొని గత 15 సంవత్సరాల నుండి ఆ కాలంలో నివాసాలు ఏర్పాటు చేసుకొని జీవనం చేస్తున్నారు ఇప్పటికే కరెంటు డిపార్ట్మెంట్ వారు గ్రామపంచాయతీ వారు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగింది ప్రభుత్వం కొంతమందికి పట్టాలిచ్చి పక్క గృహాలు మంజూరు చేయడం కూడా జరిగినది అయితే మూడు కాలనీలలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలు మరియు జల్ జీవన్ పథకం కింద ఇంటింటి కొలాయి లేక ఆ కాలనీలో నడవడానికి కూడా వీలు లేని గుంతలు డ్రైనేజీ కాలువలు లేనందువల్ల మురికి నీరు గుంతలలో నిల్వ ఉండడం ద్వారా నిరంతరం అనారోగ్యం గురై హాస్పటల్ పాలవుతున్నారు వర్షాకాలం వస్తే ఇంటిలో నుండి కాలు బయట పెట్టలేక మొకట్లోతు బురదతో నడవలేని దుస్థితి ఇండ్లకు ఇంటి నెంబర్లు లేక ఓటర్ ఐడెంటి రేషన్ కార్డు కావాలన్నా ఇతర పనుల కోసం ఇంటి నంబరు అడుగుతున్నారు ఇంటి నెంబర్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలో ధర్నాలు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని పాలకులు అధికారులు జనాలు లేని ప్రదేశంలో సిసి రోడ్లు డ్రైనేజీ కాలవలు ఏర్పాటు చేస్తున్నారని పేద ప్రజలు నివసిస్తున్న కాలనీ పట్ల ఎందుకు ఇంత పక్షపాతం అని వారు ప్రశ్నించారు ఈ కాలనీ సమస్యలపై స్పందించి సమస్యలు పరిచరించుకుంటే రానన్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తావని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎన్ రామాంజనేయులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కారన్న కృష్ణ తిమ్మయ్య ఎఐటియుసి నియోజక అధ్యక్ష కార్యదర్శులు నెట్టికంటయ్య రంగన్న ఎఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఉపేంద్ర పట్టణ సహాయ కార్యదర్శి ఏం కే సుంకన్న సిపిఐ ప్రజా సంఘాల నాయకులు నాగేంద్ర. రవి. రామాంజి నమ్మ. సరస్వతి జానకి అనురాధ సుహాసిని మా బి పాల్గొన్నారు

# వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అందుబాటులో ప్రభుత్వ సేవలు

**ఐటిడిపి నాయకులు రాంకొండ నాగరాజు.**


**తుగ్గలి:ఉదయం న్యూస్:**



బీఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రస్తుత ఐటి శాఖా,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 2024 సంవత్సరంలో నాడు యువగళం పాదయాత్రలో భాగంగా రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ఇచ్చిన హామీలలో ఒకటైన బటన్ నొక్కితే అన్ని సర్టిఫికెట్లు,బిల్లులు చెల్లింపులు జరిగే విధంగా వాట్సాప్ గవర్నెన్స్ ను అందుబాటులోకి తీసుకువస్తామని ఇచ్చిన మాట ప్రకారం గానే చెప్పిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ఐటి శాఖ,రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పై పత్తికొండ సోషల్ మీడియా ఐటీడీపీ యువ నాయకులు రాంకొండ హెచ్. నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పత్తికొండ నియోజకవర్గ శాసనసభ్యులు కేయి శ్యామ్ కుమార్ ఆదేశాల మేరకు తుగ్గలి మండల రాంకొండ హెచ్ నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడు మాసాలలోపే అన్ని ప్రభుత్వ సేవలను, అన్ని ప్రభుత్వ బిల్లుల చెల్లింపు సేవలను మొబైల్ ఫోన్ నందు ఉన్న వాట్సాప్ లో వాట్సాప్ గవర్నెన్స్ ను అమలు చేస్తామని నాడు యువగళం పాదయాత్రలో ఐటి శాఖా విద్యా శాఖ మంత్రి మొదటి విడతలో దాదాపు 150 సేవలను అందుబాటులోకి తీసుకువచ్చి, రెండో విడతలో దాదాపు 350 సేవలను కేవలం వాట్సాప్ గవర్నెన్స్ లో అందివ్వబోతున్నందుకు గర్వించదగ్గ విషయమని అందుకు మన పత్తికొండ నియోజకవర్గపు ప్రజలు పౌర సేవలను, ఆరోగ్య శాఖా సేవలను,రెవిన్యూ శాఖా సేవలను,పోలీస్ శాఖా సేవలను, పిర్యాదు సేవలను,దేవదాయ సేవలను, ఎపిఎస్ఆర్టీసీ సేవలను తదితర మొదలైన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ నియోజకవర్గం ఐటీడీపి నాయకులు రాంకొండ హెచ్.నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు మోహన్, చెన్నకేశవులు, అనీత్,శేఖర్, అనిల్,విజేయుడు,రాజేష్ పాల్గొన్నారు.

# శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిను టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ఏపీ ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



ఆర్యవైశ్యుల కులదైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ దినోత్సవ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శుక్రవారం బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, జిల్లా వాణిజ్య విభాగం జనరల్ సెక్రటరీ ప్రసాద్, సీనియర్ న్యాయవాది పి,వి,ఎన్ ప్రసాద్, సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి, సింగసాని విజయ్ కుమార్, అమర్నాథ్ రెడ్డి తో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా వాసవి మాత అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు, వారికి ఆర్యవైశ్య వర్ధక సంఘం అధ్యక్షులు కేవీ సుబ్బారావు సెక్రెటరీ కొలిశెట్టి నాగరాజుతో పాటు పలువురు కమిటీ సభ్యులు ప్రత్యేక బ్యాండ్ మేళా తాళాలతో వాసవి మాత అమ్మవారి సన్నిధికి ఆహ్వానించి వాసవి మాత సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా తో సత్కరించి అమ్మవారి ప్రసాదాలను అందజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆర్యవైశ్యులకు ఇచ్చిన హామీలో భాగంగా ప్రభుత్వం అమలులోకి వచ్చిన వెంటనే అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటిం చడం జరిగిందన్నారు, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వారు ఆకాంక్షించారు, ఈ కార్యక్రమం లో రితీష్ రెడ్డి పర్సనల్ బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి కళాశాల పరిపాలన అధికారి, సుధాకర్ రెడ్డి పలువురు టిడిపి సీనియర్ నాయకులు కార్యకర్తలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# శ్రీసీతారామలింగేశ్వరస్వామి దేవాలయ పునఃప్రతిష్టా



స్వామివారి దర్శించుకున్న ఎమ్మెల్యే అంజిబాబు .. సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాలు

**భీమవరం :**

భీమవరం ప్రభుత్వాసుపత్రి రోడ్డులోని శ్రీసీతారామలింగేశ్వరస్వామివారి దేవాలయ పునఃప్రతిష్టా మహోత్సవాన్ని సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అలయ ఈవో రుద్రరాజు ఫణిరామ కిషోర్ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేద పండితులచే పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం 11.52 నిమిషాలకు శ్రీసీతారామలింగేశ్వర స్వామివారి దేవాలయ పునఃప్రతిష్ట, శ్రీసీతారామ లింగేశ్వరస్వామివారి రామపంచాయతనం సమేత రాజ్యలక్ష్మి, రామా సత్యనారాయణస్వామి, ఆంజనేయ, ధ్వజ స్థంభం పరిహార దేవతా విగ్రహ ప్రతిష్ట పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) స్వామివారిని దర్శించుకున్నారు. పురాతన దేవాలయాన్ని పునః ప్రతిష్ఠ జరుపుకోవడం ఆనందదాయకమని అన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు కోళ్ల నాగేశ్వరరావు, పొత్తూరి బాపిరాజు, వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారయణ మూర్తి, నల్లం చిట్టిబాబు, చెరుకువాడ రంగసాయి, అల్లు శ్రీనివాస్, ఆయా దేవాలయాల ఈవోలు సిబ్బంది పాల్గొన్నారు.

## బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం



**పెబ్బేరు**

బండలాగుడు పోటీలతో పండగ వాతావరణం నెలకొని ఉంటుందని సాంస్కృతి సాంప్రదాయాలకు ఈ బండలాగుడు పోటీలు చిహ్నాలుగా నిలుస్తాయని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు పెబ్బేరు మండల కేంద్రంలోని చౌడేశ్వరి దేవి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన బండలాగుడు పోటీల కార్యక్రమానికి శుక్రవారం ఆయన హాజరై సీనియర్ విభాగానికి సంబంధించిన పోటీలను ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బండలాగుడు పోటీలతో వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు పట్టణ ప్రాముఖ్యత నలుమూలల వ్యాప్తి చెందుతుందని ఈ పోటీలు నిర్వహించిన రైతు సంఘం నిర్వాహకులందరికీ ఆయన అభినందనలు తెలియజేశారుపోటీలను ప్రారంభించిన ఆయన తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అంతర్రాష్ట్ర బండలాగు పోటీలలో పెబ్బేరు పట్టణానికి కూడా స్థానం ఉండేలా చూడాలని చూడాలని ఆయన కోరారుకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పసుపు పోషకులు, నిర్వాహకులు రైతు సంఘం నాయకులు మండల పరిధిలో గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరిమళించిన మానవత్వం..అనాథ శవానికి అన్ని తానే అయి అంత్యక్రియలు..

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ భళా నగేష్..**



ఆళ్లగడ్డ సంత మార్కెట్ సమీపంలో ఒక 50 సంవత్సరాల అనాధ మహిళ శుక్రవారం తెల్లవారుజామున ప్రాణాలు కోల్పోయింది. అందరూ చూడడం తప్ప ఎవరు ఆమె అంతిమ సంస్కారానికి ముందుకు రాకపోవడంతో ఆళ్లగడ్డ అమ్మ సేవా ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు బిజ్జల నగేష్ ముందుకు వచ్చి అనాధ మహిళకు అన్ని తానే అయి స్మశానానికి తీసుకొని వెళ్లి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వం చాటుకున్నారు. ఇటీవలే తెలంగాణకు చెందిన ఒక సంస్థ వారు బిజ్జల నగేష్ కు చేస్తున్న సమాజ సేవను గుర్తించి గౌరవ డాక్టరేట్ ను ఇచ్చి సత్కరించింది. ఈ సందర్భంగా డా. నగేష్ ను అంతా అభినందిస్తున్నారు.

## ఏపీలో పింఛన్ల పంపిణీపై కీలక నిర్ణయం

**ఉదయం న్యూస్**



ఏపీలో పింఛన్ల పంపిణీపై కీలక నిర్ణయం ఆంధ్రప్రదేశ్ : పింఛన్ల పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం కావడంతో.. 1, 3వ తేదీల్లో పింఛన్లు పంపిణీ చేయనుంది. ఒకటో తేదీన పింఛన్లు తీసుకోని వారు 3న తీసుకోవచ్చు. ఈ విషయాన్ని పింఛన్‌దారులు గమనించాలని పేర్కొంది. మరోవైపు ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల తనిఖీలు చేపట్టిన విషయం తెలిసింది. మెడికల్ కేటగిరీ, దివ్యాంగుల కేటగిరీలో పింఛన్‌లను అందుకుంటున్న వారిలో అనర్హులను గుర్తించే పనిలో ఉంది.

# సత్తా చాటిన బీఆర్ఎస్ సోషల్ మీడియా.. సల్లబడ్డ కాంగ్రెస్ సోషల్ బలగం...!

తెలంగాణ రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచిపోయిన నేపథ్యంలో.. అటు రాజకీయాల్లోనూ, ఇటు క్షేత్రస్థాయిలోనూ ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో.. తెలంగాణ కాంగ్రెస్ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పోల్ పెట్టటం.. దానికి అనూహ్యమైన ఫలితాలు రావటం.. నెట్టింట వైరల్‌గా మారింది. ఈ పోల్‌లో రేవంత్ రెడ్డి సర్కార్ పాలనకు అతితక్కువ ఓట్లు పోలవగా.. కేసీఆర్ ప్రభుత్వ పాలనకే గట్టిగా ఓట్లు పడటం జోరుగా చర్చ నడుస్తోంది.

తెలంగాణలో రాజకీయాలు జోరు మీదున్నాయి. రేపో మాపో ఎన్నికలు ఉన్నాయేమో అనేంతగా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఇక సోషల్ మీడియాలోనైతే అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ పోస్టుల మోత మోగిస్తున్నాయి. ప్రభుత్వాన్ని విమర్శించడంలో బీఆర్ఎస్ దూకుడు చూపుతుంటే.. గత పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఎత్తి చూపడంలో కాంగ్రెస్ అంతే ముందుంది. అడపాదడపా బీజేపీ కౌంటర్లు వేస్తున్నప్పటికీ.. సోషల్ మీడియా వరకు ప్రధాన పోటీ కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే. అధికార హస్తం పార్టీ సోషల్ మీడియాలో చాలా బలంగా ఉంది. అయితే తాజాగా జరిగిన ఓ పరిణామాన్ని బట్టి చూస్తే.. సోషల్ మీడియాలో బీఆర్ఎస్ పార్టీ బలం పెంచుకొని సత్తా చాటినట్టుగా కనిపిస్తోంది. అదే సమయంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం ఏమాత్రం అప్రమత్తంగా లేదనిపిస్తోంది. ఇంతకూ విషయం ఏంటంటే..

"తెలంగాణలో ప్రజలు ఎలాంటి పాలన కోరుకుంటున్నారు..?" అనే ప్రశ్నతో కాంగ్రెస్ పార్టీ.. జనవరి 29న సాయంత్రం 4 గంటల 11 నిమిషాలకు ఎక్స్‌లో ఓ పోల్ పెట్టింది. ఈ ప్రశ్నకు ఫామ్ హౌస్ పాలన, ప్రజల వద్దకు పాలన.. అనే రెండు ఆప్షన్లు పెట్టింది. ఈ పోల్‌లో ఊహించని ఫలితాలు వచ్చాయి. 24 గంటల్లో పోల్ ముగిసే సమయానికి 92,551 ఓట్లు పోలవగా.. ఫామ్ హౌస్ పాలనకే ఎక్కువ ఓట్లు పడ్డాయి.

ఫామ్ హౌస్ పాలనకు ఏకంగా 67 శాతం ఓట్లు పడగా.. ప్రజల వద్దకు పాలనకు 33 శాతం మంది మాత్రమే మద్దతుగా నిలవటం అందరినీ



ఈ మాట ఎందుకు అనాల్సి వస్తోందంటే.. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాలో చూపిన దూకుడు అంతా ఇంతా కాదు. అసలు కాంగ్రెస్ కు గెలిచే సీనే లేదు అని గులాబీ నాయకత్వం ప్రచారం చేస్తున్న టైంలో.. నాటి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రభుత్వ పెద్దల తప్పిదాలను జనాలకు చేరువ చేయడమే కాదు.. వాటిని జనం నమ్మేలా చేయడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం సూపర్ సక్సెస్ అయ్యింది. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన పథకాలకు సంబంధించిన ప్రచారం కంటే.. బీఆర్ఎస్ సర్కారుపై ఎక్కుబెట్టిన విమర్శలు, చేసిన ఆరోపణలు, వేసిన సెటైర్లు అద్భుతంగా పేలాయి.

ఆశ్చర్యపరిచింది. అంతేకాకుండా.. ఈ పోల్ ముగిసే సమయానికి 862 మంది కామెంట్ల రూపంలో తమ అభిప్రాయాలు తెలియజేయగా.. ఈ పోస్టును 1100 మంది రీపోస్ట్ చేశారు. 1400 మంది లైకులు కొట్టారు. అయితే కామెంట్లు పెట్టింది, రీపోస్ట్ చేసింది చాలా వరకు బీఆర్ఎస్ మద్దతుదారులే కావడం ఇక్కడ గమనార్హం.

కామెంట్స్ జత చేసి రీట్వీట్ చేసిన పోస్టులు (కోట్ రీపోస్ట్‌లు) చూస్తే.. ప్రభుత్వానికి మద్దతుగా చేసిన పోస్టు ఒక్కటంటే ఒక్కటి కూడా కనిపించలేదు. దీన్ని బట్టి ప్రజలు ఈ స్థాయిలో ప్రభుత్వంపై వ్యతిరేకతతో ఉన్నారని జనాలు అనుకోవచ్చు. కానీ ఆ పోస్టులను జాగ్రత్తగా గమనిస్తే.. ఇదంతా చేసింది బీఆర్ఎస్ మద్దతుదారులే.ఈ పోల్ రిజల్ట్ విషయంలో ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడంలో.. బీఆర్ఎస్ సోషల్ మీడియా విభాగం నూటికి నూరుపాళ్లు విజయవంతమైంది. ఫామ్ హౌస్ పాలనేంటని ఒక్క కామెంటూ రాలేదంటే ఇది గులాబోళ్ల పని అని కాంగ్రెస్ పార్టీ ఆ తర్వాత కవర్ చేసుకునే ప్రయత్నాలు చేయొచ్చు గాక.. గీ పనికి కోట్లు ఖర్చుపెట్టుడు అవసరమా అని ప్రశ్నించొచ్చు గాక.. కానీ తన పోల్‌కు పాజిటివ్ లేదా న్యూట్రల్ రిజల్ట్ వచ్చేలా చూసుకునే విషయంలోనూ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం ఘోరంగా ఫెయిల్ అయ్యింది.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మొదటి కారణం రేవంత్ రెడ్డి అయితే.. రెండోది ఆకర్షణీయమైన హామీలైతే.. మూడో కారణం మాత్రం కచ్చితంగా సోషల్ మీడియా ప్రచారమే అని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తమ పార్టీని ప్రమోట్ చేసుకోవటం కంటే ఎక్కువగా.. జనాల్లో బీఆర్ఎస్ పార్టీపై ఉన్న వ్యతిరేకతను క్యాష్ చేసుకోవడంలో కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం

కేసీఆర్‌ను పోలిన వ్యక్తులతో రకరకాల ప్రకటనలు షూట్ చేపించి జోరుగా ప్రచారం చేసి.. గ్రామాల్లో అంతే జోరుగా తిరిగిన కారు టైర్లలో గాలి తీసేశారు. అంతేకాకుండా.. గులాబీ పార్టీకి మాంచి మైలేజ్ ఇచ్చిన గులాబీ జెండాలే రామక్క పాటను పేరడీ చేసి.. వాళ్ల చేతితో వాళ్ల కంటిని పొడిచినంత పని చేసింది. అయితే.. ఇదంతా సునీల్ కనుగోలు టీం నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంగా పని చేసిన సోషల్ మీడియా టీం కృషే అని చెబుతుంటారు. అలాంటి కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగం.. తమ పార్టీ అఫీషియల్ హ్యాండిల్ నుంచి ఎవరి పాలన బాగుందనే కీలకమైన పోల్ పెట్టినప్పుడు.. ఏమాత్రం యాక్టివ్‌గా స్పందించకపోవడం.. విపరీతంగా నెగిటివ్ కామెంట్లు వస్తున్నా.. పోల్ ప్రారంభం నుంచి చివరి వరకూ వ్యతిరేకంగానే ట్రెండ్ కనిపించినప్పటికీ.. రంగంలోకి దిగి డ్యామేజ్ కంట్రోల్‌కు ప్రయత్నించినట్లు కనిపించకపోవ డం సీఎం నుంచి సగటు కాంగ్రెస్ కార్యకర్త వరకు అందర్నీ ఆశ్చర్యపరిచేదే.

విజయవంతమైంది.

మరోవైపు అధికారం కోల్పోయిన తర్వాత బీఆర్ఎస్‌కు తత్వం బోధపడిందనిపిస్తోంది. తాము ఎక్కడ బలహీనంగా ఉన్నామో అర్థం చేసుకొని.. సోషల్ మీడియాపై గట్టిగానే ఫోకస్ పెట్టింది. దీంతో ఏ చిన్న సందు దొరికినా.. అసలు అవకాశం లేకున్నా కల్పించుకొని మరీ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తోంది. ఆరు గ్యారెంటీల అమలు విషయంలో ప్రభుత్వాన్ని నిలదీస్తోంది. గత ఏడాది ఏడాదిన్నర కాలంలో కాంగ్రెస్ సోషల్ మీడియాలో ఇంత బేలగా కనిపించడం.. సల్లబడినట్లు ఉండటం ఇదే తొలిసారి. సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి సంధించిన అస్త్రాన్ని తిప్పికొట్టడంలో గులాబీ సోషల్ దళం విజయం సాధించగా.. కాంగ్రెస్ మాత్రం చేజేతులా సెల్ఫ్ గోల్ చేసుకుంది. హామీల అమలు కావచ్చు.. సోషల్ మీడియాలో మళ్లీ దూకుడు చూపే విషయంలోనైనా కావచ్చు.. ప్రత్యర్థిని కాచుకునే విషయంలోనైనా కావచ్చు.. ఇక మీదటైనా కాంగ్రెస్ పార్టీ అప్రమత్తంగా ఉంటుందేమో చూడాలి. లేదంటే గులాబీ దళం జోరును మరింత పెంచే అవకాశం ఉంది.

## సాక్షులు చనిపోతున్నారు హైకోర్టులో వైఎస్ సునీత పిటిషన్:

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



న్యాయం చేయాలని కేసు విచారణ పూర్తి చేయాలని కోర్టుల్ని వేడుకోవాల్సిన పరిస్థితి ప్రస్తుతం కనిపిస్తోంది. తన తండ్రిని అత్యంత ఘోరంగా చంపేసిన వారు హాయిగా బయట తిరుగుతున్నారని ప్రస్తుతం ఆ కేసుపై విచారణ కూడా జరగడం లేదని, వైఎస్ వివేకా కుమార్తె సునీత ఆవేదన చెందుతున్నారు. తాజాగా ఆమె తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ట్రయల్ ప్రారంభం కాకుండా చేస్తున్నారని. ఆరు నెలల్లో ట్రయల్ మొత్తం పూర్తిచేసేలా నాంపల్లి సీబీఐ కోర్టుకు ఆదేశాలు జారీచేయాలని పిటిషషన్‌లో కోరారు.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసు హైదరాబాద్ సీబీఐ కోర్టుకు బదిలీ అయి రెండేళ్లు దాటినా ఇంకా కేసు ట్రయల్ ప్రాథమిక దశలోనే ఉందని పిటిషన్‌లో కలిపారు. సీబీఐ సమర్పించిన డిస్కుల్లో 13 లక్షల ఫైల్స్ ఉండగా ఇప్పటివరకు 13,717 ఫైల్స్ మాత్రమే ఓపెన్ చేశారన్నారు. రోజుకు 500 ఫైల్స్ చొప్పున ఓపెన్ చేసుకుంటే పోతే మరో ఏడేళ్లయినా ట్రయల్ ప్రారంభం కాదని ఆమె పిటిషన్‌లో పేర్కొన్నారు. సునీత పిటిషన్‌లో కీలక విషయాలను పేర్కొన్నారు. సాక్షులు వరుసగా చనిపోతున్నారని గుర్తు చేశారు. సాక్షి వైఎస్ అభిషేక్‌రెడ్డి తాజాగా మరణించారని తెలిపారు. ట్రయల్ ప్రారంభం కాకపోతే ఇబ్బందులు వస్తాయన్నారు. ఈ పిటిషన్‌పై కోర్టు ఫిబ్రవరి నాలుగో తేదీన విచారణ జరపనున్నారు. వైఎస్ వివేకా కేసును కూడా జగన్ అక్రమాస్తుల కేసు తరహాలో కోల్డ్ స్టోరేజీలో పెట్టించడానికి న్యాయపరంగా ఉన్న అన్ని అవకాశాలను నిందితులు

## తెలంగాణ స్కూళ్లలో ఏఐ టెక్నాలజీ..

సంచలన నిర్ణయాలతో పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరో విప్లవాత్మక నిర్ణయం తీసుకున్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ప్రోత్సహించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్న రేవంత్ రెడ్డి.. ఆయా రంగాల్లో ఏఐ టెక్నాలజీని సమర్థవంతంగా వాడుకుని మంచి ఫలితాలు సాధించాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలోనే.. పాఠశాల విద్యలో కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని నిర్ణయించారు. విద్యార్థులకు పాఠశాల విద్యను మరింత నాణ్యతా ప్రమాణాలతో అందించాలన్న లక్ష్యంతో.. ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఇన్షియేటివ్స్ టూల్స్‌ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ మెరుగుపర్చేందుకు ఏఐని వినియోగించాలని పాఠశాల విద్యాశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగా.. బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్న ఎక్ స్టెప్ ఫౌండేషన్‌ను రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి డా. యోగితా రాణా నేతృత్వంలో ఉన్నతస్థాయి ప్రతినిధి బృందం నేడు (జనవరి 30న) సందర్శించింది. విద్యా రంగంలో డిజిటల్ పద్దతులను ప్రవేశపెట్టడం ద్వారా విద్యార్థుల్లో విద్యాపరమైన నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఎక్ స్టెప్- ఫౌండేషన్ అగ్రగామిగా ఉండటం గమనార్హం.ఈ ఫౌండేషన్ ఇప్పటికే గుజరాత్, కర్ణాటక, ఒడిశా, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో కలసి పనిచేస్తోంది.ఏఐ ఆధారిత టూల్స్, ప్లాట్‌ఫామ్స్ ద్వారా విద్యార్థుల్లో వ్యక్తిగత స్థాయిలో విద్యా ప్రమాణాలు, అభ్యాస పద్ధతులను మరింతగా మెరుగుపర్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మరోవైపు.. పాఠశాల గదుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించేందుకు ఉపాధ్యాయులకు డిజిటల్ పద్ధతులపై పూర్తి స్థాయిలో శిక్షణ అందించనున్నట్టు తెలిపారు.ఎక్ స్టెప్ - ఫౌండేషన్‌ను సందర్శించిన రాష్ట్ర విద్యా శాఖ ప్రతినిధి బృందం.. 2024లో కేరళలో పర్యటించి.. అక్కడి ప్రభుత్వం విద్యా రంగంలో చేపట్టిన ఆధునిక పద్దతులను పరిశీలించిన విషయం తెలిసిందే.

# లిక్కర్ రేట్లు పెంచేందుకు సర్కార్ సిద్ధం..!?

తెలంగాణలో మందుబాబులకు బ్యాడ్ న్యూస్ చెప్పేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో మద్యం ధరలు పెంచాలని రేవంత్ రెడ్డి నిర్ణయించుకున్నట్టు సమాచారం అందుతోంది. మద్యం ధరల పెంపునకు సంబంధించిన అంశం ఇప్పటికే తెరపైకి రాగా.. ఈ విషయంపై త్రిసభ్య కమిటీని సీఎం రేవంత్ రెడ్డి నియమించారు. అయితే.. త్రిసభ్య కమిటీ సర్కారుకు ఇచ్చిన నివేదిక ప్రకారం.. మద్యం ధరలకు పెంచేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నట్టు సమాచారం.

తెలంగాణలో మద్యం ప్రియులకు కిక్కు దిగిపోయే వార్త వినిపించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైనట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో లిక్కర్ రేట్లను పెంచే యోచనలో ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం అందుతోంది. అది కూడా నెల తర్వాతో లేదా వారం తర్వాతో కాదు.. ఒకటి రెండు రోజుల్లోనే అన్న వార్తలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. అయితే.. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిపోగా.. ఇప్పటికే మద్యం ధరల పెంపు విషయం పలుమార్లు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. సదరు మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు తెలుస్తోంది. మద్యం



ధరలు ఇప్పటికైనా పెంచాలంటూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నట్టు సమాచారం.

ఇప్పటికే.. బీర్ల ధరలు పెంచాలని, పెండింగ్ బిల్లులు కట్టాలంటూ.. యూనైటెడ్ బ్రూవరీస్ కంపెనీ గట్టిగానే డిమాండ్ చేసింది. తెలంగాణకు బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసి.. తమ అసహనాన్ని బహిరంగంగానే వ్యక్తం చేసింది. ఈ మేరకు.. మద్యం ధరల పెంపు అంశంపై రేవంత్ రెడ్డి సర్కార్ స్పందించింది. ఇటీవలే సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై స్పందించి.. మద్యం కంపెనీలపై కాస్త ఆగ్రహం కూడా వ్యక్తం చేశారు. మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు.

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ.. మద్యం కంపెనీలతో చర్చలు జరిపి.. వారి డిమాండ్లను సేకరించింది. కంపెనీల డిమాండ్లు, ప్రజల అవసరాలు, ప్రభుత్వ రాబడి లాంటి అంశాలను పరిగణలోకి తీసుకోవటమే కాకుండా.. ధరలు పెంచితే జనాల నుంచి వచ్చే స్పందనను దృష్టిలో పెట్టుకుని.. సర్కారుతో సమాలోచనలు చేస్తోంది. నాలుగేళ్లుగా ధరలు పెంచకపోవటం.. ఆయా కంపెనీలకు పెండిగ్ బకాయిలు చెల్లించకపోవటం లాంటి అంశాల నేపథ్యంలో.. మద్యం ధరలు పెంచాల్సిన అవసరం ఏర్పడినట్లు సర్కారుకు కమిటీ తెలిపినట్టు సమాచారం.

మరోవైపు.. ధరలు ఏవిధంగా పెంచాలి.. ఎంత పెంచాలి.. అన్న అంశాలపై కూడా కమిటీ నివేదిక కూడా ఇచ్చినట్టు తెలుస్తోంది. కమిటీ ఇచ్చిన సూచనలు, సమర్పించిన నివేదిక నేపథ్యంలో.. మద్యం ప్రియులకు కిక్కుదించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైనట్లు సమాచారం అందుతోంది. మద్యం ధరల పెంపునకు ఎక్సైజ్ శాఖ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది.

అధికారులు ఇటీవలే.. ఈ అంశంపై చర్చించగా ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి ధరలు పెరిగే అవకాశం ఉనట్టు టాక్ వినిపిస్తోంది. అయితే.. ప్రస్తుతం బయటకు వస్తున్న ట్రేడ్ వర్గాల సమాచారం మేరకు.. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం పెరిగే అవకాశమున్నట్లు తెలుస్తోంది.



# హాయ్ నాన్న కాపీ అంటూ...

నాని, మృణాల్ ఠాకూర్ హీరో హీరోయిన్లుగా శౌర్యువ్ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'హాయ్ నాన్న'. 2023లో వచ్చిన ఈ చిత్రం మంచి సక్సెస్ సొంతం చేసుకుంది. తెలుగులో ఫీల్ గుడ్ మూవీస్ జాబితాలో చేరడం మాత్రమే కాకుండా, నానికి మరో కమర్షియల్ విజయాన్ని కట్టబెట్టింది. మృణాల్ ఠాకూర్‌ను తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గర చేసింది. అయితే సినిమా వచ్చి ఏడాది దాటిన తర్వాత ఒక కన్నడ నిర్మాత 'హాయ్ నాన్న' తన సినిమాకి కాపీ అంటూ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది.

నాని, మృణాల్ ఠాకూర్ జంటగా శౌర్యువ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా 'హాయ్ నాన్న'. తండ్రి, కూతురు సెంటిమెంట్‌తో రూపొందిన ఈ చిత్రం కమర్షియల్‌గా మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. తెలుగుతో పాటు ఇతర భాషల్లోనూ సినిమాను విడుదల చేశారు. కానీ తెలుగులో మాత్రమే ప్రేక్షకులను అలరించింది. ఒక తండ్రిగా నాని అద్భుతమైన నటనతో ఆకట్టుకున్నాడు అంటూ ఫ్యాన్స్‌తో పాటు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. 'సీతారామం'తో హీరోయిన్‌గా పరిచయం అయిన మృణాల్ ఠాకూర్ ఈ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింతగా చేరువైంది. కొత్త దర్శకుడు శౌర్యువ్‌కి మంచి పేరును తెచ్చి పెట్టింది. అలాంటి 'హాయ్ నాన్న' సినిమా ఇప్పుడు కాపీ విమర్శలు ఎదుర్కోవడం హాట్ టాపిక్ అయింది.

కన్నడ మూవీ 'భీమ సేన నలమహారాజు' కథను కాపీ కొట్టి 'హాయ్ నాన్న' సినిమాని రూపొందించారని నిర్మాత పుష్కర మల్లికార్జునయ్య సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము నిర్మించిన సినిమా రీమేక్ హక్కులు కొనుగోలు చేయకుండానే హాయ్ నాన్న పేరుతో తెలుగులో తీసారని..

ఇంత నీచమైన పనులు ఎలా చేస్తారో అర్థం కాదని అన్నారు. ఈ మేరకు రెండు ఫోటోలను జత చేస్తూ ఆయన తన సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టారు. దీనికి హీరో నానీని కూడా ట్యాగ్ చేసారు. పుష్కర మల్లికార్జునయ్య ఓపెన్‌గా కాపీ ఆరోపణలు చేయడంపై హాయ్ నాన్న చిత్ర బృందం ఎలా రియాక్ట్ అవుతుందనేది అందరిలోనూ ఆసక్తిని రేకెత్తిస్తోంది.

'భీమ సేన నలమహారాజు' విషయానికి వస్తే, 2020లో కరోనా సమయంలో కన్నడంలో రూపొందిన ఈ చిత్రం డైరెక్ట్ ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో అరవింద్ అయ్యర్, అరోహి, ప్రియాంక తిమ్మేష్ ప్రధాన పాత్రల్లో నటించారు. కథానాయకుడిని ఈ సినిమాలో పేరు గాంచిన చెఫ్‌గా చూపించారు. అనుకోకుండా తన లైఫ్ లోకి వచ్చిన ఒక అమ్మాయికి హీరో తన ప్రేమ కథను చెప్తాడు. ఆ తర్వాత ఇద్దరి జీవితాల్లో ఎలాంటి అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయనేది ఈ సినిమాలో చూపించారు. అయితే 'భీమ సేన నలమహారాజు', 'హాయ్ నాన్న' సినిమాల కథల్లో చాలా పోలికలు ఉన్నాయని నిర్మాత ఆరోపిస్తున్నారు. అనుమతి లేకుండా తమ స్టోరీని కాపీ చేసి సినిమా తీశారంటూ ఏకంగా నానీని ట్యాగ్ చేయడం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

కాకతాళీయంగా కొన్ని సినిమాల కథలు కాస్త అటు ఇటుగా మ్యాచ్ అవుతుంటాయి. అదే ఇక్కడ జరిగి ఉంటుందని నేచురల్ స్టార్ ఫ్యాన్స్ అభిప్రాయ పడుతున్నారు. 'భీమ సేన నలమహారాజు' సినిమా కథకు 'హాయ్ నాన్న' సినిమాకి చాలా తేడాలు ఉన్నాయని అంటున్నారు. సినిమా స్టోరీ లైన్ ఒక్కటే అయినంత మాత్రాన కాపీ మరకలు అంటించడం ఎంత మాత్రం కరెక్ట్ కాదని కొందరు 'హాయ్ నాన్న' టీంకి సపోర్ట్ చేస్తుంటే.. మరికొందరు మాత్రం దర్శకుడు శౌర్యువ్ పై విమర్శలు చేస్తున్నారు. మొత్తానికి సినిమా విడుదలై ఏడాది దాటిన తర్వాత ఈ కాపీ వివాదం తెర మీదకు రావడం అందరికీ ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. పుష్కర మల్లికార్జునయ్య ఇన్నాళ్లు ఎందుకు సైలెంట్ గా ఉన్నారనే ప్రశ్న కూడా తలెత్తుతోంది. మరి కన్నడ నిర్మాత ఈ విషయంలో కాపీ రైట్ చట్టం కింద న్యాయ పోరాటం చేస్తారా? దీనిపై నాని టీమ్ స్పందిస్తుందా? ఈ వివాదం ఎంత దూరం వెళ్తుంది? అనేది చూడాలి.

# ఈసారి దుల్లగొట్టేయడం గ్యారంటీ!



అక్కినేని నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన పాన్ ఇండియా సినిమా 'తండేల్'. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్ బ్యానర్ లో రూపొందిన ఈ చిత్రాన్ని బన్నీ వాసు నిర్మించారు. ఫిబ్రవరి 7న రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. తెలుగుతో పాటుగా హిందీ, తమిళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. తమిళనాడులో కూడా ప్రమోషన్స్ స్టార్ట్ చేసారు. లేటెస్టుగా ఈ మూవీ సెన్సార్ ఫార్మాలిటీస్ కూడా కంప్లీట్ అయినట్లుగా తెలుస్తోంది.

యువ సామ్రాట్ అక్కినేని నాగచైతన్య, నేచురల్ బ్యూటీ సాయి పల్లవి జంటగా నటించిన లేటెస్ట్ మూవీ 'తండేల్'. వాలెంటైన్స్ వీక్ లో ఫిబ్రవరి 7వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి మంచి బజ్ ఉంది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ మెటీరియల్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో టీమ్ జోరుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు కూడా పూర్తి చేసుకున్నట్లుగా తెలుస్తోంది.

'తండేల్' మూవీకి సెన్సార్ బోర్డు 'యూ/ఏ' సర్టిఫికేట్ ఇచ్చినట్లుగా సమాచారం. అన్నీ కలిపి ఈ సినిమా నిడివి 2 గంటల 32 నిమిషాలు వచ్చినట్లు తెలుస్తోంది. ఒక లవ్ అండ్ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్టైనర్ కు ఇది సరైన రన్ టైం అనే అనుకోవాలి. ఇటీవల కాలంలో పెద్ద సినిమాలన్నీ దాదాపుగా 3 గంటల రన్ టైంతో వస్తున్నాయి. కొత్త సినిమా వస్తుందంటే చాలు.. మూడు గంటలకుపైగానే థియేటర్లో కూర్చోవాలని ఆడియన్స్ ఫిక్స్ అయ్యే పరిస్థితి వచ్చింది. నిడివి ఎక్కువ అవ్వడం వల్ల కొన్ని చిత్రాలకు అదనపు షో పడటం లేదు.

ఇవన్నీ ఆలోచించే ఇప్పుడు 'తండేల్' సినిమాని రెండున్నర గంటల (152 నిమిషాలు) లెన్త్ లోనే కట్ చేసారని తెలుస్తోంది. ఎక్కడా బోర్ కొట్టకుండా, స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకూ ఎంగేజ్ చేసేలా స్క్రీన్ ప్లే ఉంటుందని ఇన్సైడ్ వర్గాలు వెల్లడించాయి. సెన్సార్ టాక్ కూడా చాలా పాజిటివ్ గా ఉందని అంటున్నారు. నాగచైతన్య కెరీర్ లోనే బెస్ట్ పెర్ఫార్మన్స్ ఇచ్చాడని, సాయి పల్లవితో కెమిస్ట్రీ అదిరిపోయిందని, చివరి 30 నిమిషాలు నెక్స్ట్ లెవెల్ లో ఉంటుందని రిపోర్ట్స్ పేర్కొన్నాయి. చందూ మొండేటి టేకింగ్, దేవిశ్రీ ప్రసాద్ మ్యూజిక్ కూడా హైలైట్స్ గా నిలిచాయని చెబుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం జిల్లాలోని ఓ గ్రామంలో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా 'తండేల్' సినిమా తెరకెక్కింది. గత రెండున్నరేళ్లుగా చైతన్య చాలా డెడికేటెడ్ గా ఈ ప్రాజెక్ట్ మీదనే వర్క్ చేస్తున్నారు. ఇందులో రాజు అనే ఒక మత్స్యకారుడు పాత్రలో చైతన్య నటించారు. ఇంతకుముందెన్నడూ చూడని విధంగా డీగ్లామర్ లుక్ లో కనిపించనున్నారు. ఈ సినిమాపై బోలెడన్ని ఆశలు పెట్టుకున్న చైతూ.. ఎక్కడికి వెళ్లినా ఈసారి దుల్లగొట్టేయడం ఖాయమని కాన్ఫిడెంట్ గా చెబుతున్నారు. దీనికి తగ్గట్టుగానే ఇప్పుడు సెన్సార్ టాక్ పాజిటివ్ గా రావడంతో, బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ అవుతుందని అక్కినేని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# మొదట ఎవరితో?

ఇప్పటికే విశ్వంభర సినిమా షూటింగ్ దాదాపుగా పూర్తి అయ్యింది. 'విశ్వంభర' సినిమాను ముగించిన చిరంజీవి తదుపరి చేయబోతున్న సినిమా ఏంటా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'దసరా' చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో, నాని నిర్మాణంలో సినిమాను చేసేందుకు చిరంజీవి ఓకే చెప్పారు. అందుకు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో పాటు, ప్రీ లుక్ సైతం విడుదల చేశారు. షూటింగ్ ప్రారంభం అయ్యేది ఎప్పుడు అనేది చూడాలి. మరో వైపు సంక్రాంతికి వస్తున్నాం సినిమా విడుదలకు ముందే అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి సినిమా కమిట్ అయ్యారు. కథ దాదాపుగా ఫైనల్ అయ్యిందనే వార్తలు వచ్చాయి. తాజాగా సంక్రాంతికి వస్తున్నాం సూపర్ హిట్ కావడంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి సినిమా మరింత కన్ఫర్మ్ అయ్యింది. సంక్రాంతికి వస్తున్నాం సినిమా ప్రమోషనల్ ఇంటర్వ్యూల్లో, మీడియా సమావేశాల్లో చిరంజీవితోనే తన తదుపరి సినిమా అంటూ అనిల్ రావిపూడి అధికారికంగా ప్రకటించారు. అయితే అది ఎప్పుడు ప్రారంభం అయ్యేది క్లారిటీ ఇవ్వలేదు. మెగా ఫ్యాన్స్ మాత్రం చిరంజీవి, అనిల్ రావిపూడి సినిమా 2026 సంక్రాంతికి రావాలని కోరుకుంటున్నారు. మరో రెండు నెలల తర్వాత చిరంజీవితో అనిల్ రావిపూడి సినిమాను మొదలు పెట్టినా చాలా స్పీడ్‌గా సినిమాను పూర్తి చేసి వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు తీసుకు రాగలరు. కానీ చిరంజీవి విశ్వంభర తర్వాత డేట్లు ఎవరికి ఇవ్వబోతున్నారు అనేది ఆసక్తికరంగా మారింది.

'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ప్రస్తుతం నానితో ప్యారడైజ్ సినిమాను రూపొందిస్తున్నారు. ఆ సినిమా పూర్తి కావడానికి కాస్త సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. కనుక ఇప్పటికే ప్రకటించిన సినిమా కంటే ముందు ఇంకా ప్రకటించని అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి సినిమా చేసే అవకాశాలు ఉన్నాయి. ఈ ఏడాది విశ్వంభర సినిమా మాత్రమే చిరంజీవి నుంచి రానుంది. 2026లో సంక్రాంతి కానుకగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో సినిమా వచ్చే అవకాశాలు ఉంది. అదే ఏడాదిలో శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో నటించబోతున్న సినిమా వచ్చే అవకాశాలు ఉన్నాయి. సంక్రాంతికి వస్తున్నాం సినిమా సూపర్ హిట్ కావడంతో పాటు వరుస సక్సెస్‌లతో జోరు మీదున్న దర్శకుడు అనిల్ రావిపూడికి వెంటనే మెగాస్టార్ డేట్లు ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి చిరంజీవి ఆలోచన ఏంటి అనేది తెలియాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో చిరంజీవి లుక్ వైరల్ అయ్యింది. ఇంతకు ముందు సినిమాలతో పోల్చితే మరింత యంగ్‌గా చిరంజీవి కనిపిస్తున్నారు. రావిపూడి, శ్రీకాంత్ ఓదెల మంచి కథలతో బాస్‌ని చూపిస్తే ఫ్యాన్స్ అంతా ఫిదా కావడం ఖాయం.





# డబ్బులుంటే భూమి కొనుక్కోండి, ఫిక్స్డ్ డిపాజిట్ చేసుకోండి..

కేవలం డబ్బు ఉందని ఇండస్ట్రీలోకి రాకండని సలహా ఇచ్చాడు. అంబానీ, విజయ్ మాల్యా వద్ద చాలా డబ్బు ఉంటుందని, అయినా వాళ్లు సినిమాలు తీయడం లేదు.. ఎందుకంటే వాళ్లకి సినిమా ఇండస్ట్రీలో లాభాలు రావని తెలుసు అంటూ విశాల్ చెప్పుకొచ్చాడు. అంతే కానీ సినిమాల్లోకి వచ్చి పోగొట్టుకోకండని సలహా ఇచ్చాడు.

సినిమా పరిశ్రమలో సక్సెస్ రేటు చాలా తక్కువగా ఉంటుందన్న సంగతి తెలిసిందే. వందల సినిమాలు వస్తే కనీసం పది సినిమాలు కూడా బ్లాక్ బస్టర్ హిట్లు అవ్వడం లేదు. సక్సెస్ రేట్ కనీసం ఐదు శాతం, పది శాతం కూడా ఉండటం లేదన్న సంగతి తెలిసిందే. మిగతా పరిశ్రమలతో పోల్చుకుంటే ఈ సినిమా పరిశ్రమలోనే సక్సెస్ రేటు తక్కువగా ఉంటుంది. ఇక ఇప్పుడు ఇదే విషయాన్ని విశాల్ మరోసారి మీడియా ముఖంగా చెప్పుకొచ్చాడు. తమిళ పరిశ్రమ గత ఏడాది చాలా నష్టపోయిందని అక్కడి ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ క్రమంలో విశాల్ స్పందించాడు. ఇదే మాట తాను గతంలో చెప్పానని అప్పుడు తనని విలన్‌లా చూశారని అన్నాడు. అన్ని పరిశ్రమల్లో కంటే సినిమా పరిశ్రమలోనే సక్సెస్ రేట్ తక్కువగా ఉంటుందని విశాల్ అన్నాడు. డబ్బులు ఎక్కువగా ఉంటే పిల్లల పేరు మీద ఫిక్స్డ్ డిపాజిట్ చేసుకోవాలి.. లేదంటే భూమి కొనుక్కోవాలి.. అంతే కానీ డబ్బులున్నాయని సినిమాల్లోకి రాకూడదు.. అంబానీ, విజయ్ మాల్యా వద్ద కూడా చాలా డబ్బులు ఉంటాయని, కానీ వారు సినిమాలు తీయరని, వారికి ఇందులో లాభాలు రావని తెలుసు కాబట్టే దూరంగా ఉంటారని విశాల్ అన్నాడు. కోలీవుడ్‌లో గత ఏడాది పెద్ద చిత్రాలన్నీ కూడా బోల్తా పడ్డ సంగతి తెలిసిందే. పాన్ ఇండియా చిత్రాలు, క్రేజీ కాంబినేషన్లు అంటూ కోలీవుడ్ కూడా కథను గాలికి వదిలేసింది. ఒకప్పుడు కోలీవుడ్ చిత్రాలకు మంచి బ్రాండ్ ఇమేజ్ ఉండేది. కానీ ఇప్పుడు కోలీవుడ్ చిత్రాల నాణ్యత తగ్గిపోయిందనే టాక్ వస్తోంది. తమిళ పరిశ్రమ కూడా మూసధోరణిలోకి వెళ్లిపోయిందని విమర్శలు వస్తూనే ఉన్నాయి. కోలీవుడ్‌కు కంగువా బిగ్గెస్ట్ డిజాస్టర్ గా మారిన సంగతి తెలిసిందే. పెద్ద హీరోలు అక్కడ ఆశించిన రేంజ్‌లో ఆడటం లేదన్న విషయం విధితమే.



# కేంద్రానికి విజయ్ సేతుపతి విజ్ఞప్తి

విజయ్ సేతుపతి ప్రస్తుతం నెట్టింట్లో చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. రీసెంట్‌గా ఓ కార్యక్రమంలో పాల్గొన్న విజయ్ సేతుపతి పాన్ కార్డ్ విషయంలో కేంద్రాన్ని ఓ రిక్వెస్ట్ చేశాడు. తమిళ భాషలోనూ పాన్ కార్డ్ ఉండాలని, ఇప్పటి వరకు కేవలం హిందీ, ఇంగ్లీష్‌లోనే ఉందని, ఆ భాషలు రానివారికి ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందని, అందుకే తమిళ భాషలోనూ అందుబాటులోకి తీసుకు రావాలని కోరాడు.

విజయ్ సేతుపతి తాజాగా ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి తన వైపు నుంచి ఓ రిక్వెస్ట్ పెట్టాడు. పాన్ కార్డుని తమిళ భాషలోనూ పొందు పర్చాలని కోరాడు. ఇంత వరకు పాన్ కార్డులో హిందీ, ఇంగ్లీష్ మాత్రమే ఉందని, ఆ భాషలు రాని వాళ్లు వాటిని తెలుసుకోలేరు, వాడుకోలేరు.. అందుకే తగిన మార్పులు చేయండి అంటూ కేంద్రానికి విజ్ఞప్తి చేశాడు.

విజయ్ సేతుపతి ప్రస్తుతం బిగ్ బాస్ షోను కంప్లీట్ చేసుకుని తన సినిమాలతో బిజీగా ఉన్నాడు. కమల్ హాసన్ తన సినిమా షూటింగ్‌ల షెడ్యూల్స్ వల్ల ఈ ఎనిమిదో సీజన్‌ను హోస్ట్ చేయలేకపోయాడు. దీంతో విజయ్ సేతుపతి హోస్ట్ పగ్గాల్ని చేపట్టాడు. విజయ్ సేతుపతి తన స్టైల్లో ఈ హోస్టింగ్‌ను అదరగొట్టేశాడు. ఇప్పుడు బిగ్ బాస్ షో నుంచి విజయ్ సేతుపతి బయటపడ్డాడు. తన సినిమాలతో బిజీగా ఉన్నాడు.

రీసెంట్‌గానే విజయ్ సేతుపతి విడుదల పార్ట్ 2 వచ్చింది. ఈ మూవీకి మంచి టాక్ వచ్చింది. కానీ ఆ రేంజ్ కలెక్షన్‌లు మాత్రం రాలేదని సమాచారం. కోలీవుడ్‌లోనూ ఈ మూవీ కమర్షియల్‌గా బ్లాక్ బస్టర్ రిపోర్టుని సాధించలేదని టాక్. విడుదల పార్ట్ 1, విడుదల పార్ట్ 2 రెండూ కూడా మంచి ప్రయత్నాలే అని, టెక్నికల్‌గానూ సినిమా బ్రిల్లియంట్ అని అంతా పొగిడేశారు. వెట్రిమారన్ మార్క్ మూవీస్‌గా ఈ రెండు చిత్రాలకు మంచి మౌత్ టాక్ వచ్చింది. కానీ అవన్నీ కూడా కాసుల రూపంలో మారలేదు.

విజయ్ సేతుపతి మళ్లీ తెలుగులో సినిమాను అంగీకరించలేదని సమాచారం. ఉప్పెన తరువాత చాలా మంది కథ చెప్పారట. కానీ విజయ్ సేతుపతి మాత్రం చాలా సెలెక్టివ్‌గా సినిమాల్ని ఎంచుకుంటున్నాడు. పాన్ ఇండియా వైడ్‌గా క్రేజ్‌ను దక్కించుకున్న విజయ్ సేతుపతి విలన్, హీరో ఇలా ఏ కారెక్టర్ అని కాకుండా.. కథ, తన పాత్రకి ఉన్న ఇంపార్టెన్స్ చూసి సినిమాల్ని ఎంచుకుంటున్నాడు.



# చాలా ఏడ్చా

రవితేజ ఖతర్నాక్ మూవీ అప్పట్లో ఎంతటి హైప్‌తో వచ్చిందో అందరికీ తెలిసిందే. అయితే ఆ మూవీ అంచనాల్ని అందుకోలేక చతికిల పడిపోయింది. కమర్షియల్‌గా డిజాస్టర్ అయింది. ఈ మూవీతో అమ్మ రాజశేఖర్ కూడా డౌన్ అయిపోయాడు. అసలే విక్రమార్కుడు తరువాత రవితేజ సినిమా కావడం, రణం తరువాత అమ్మ రాజశేఖర్ తీస్తున్న చిత్రం కావడంతో ఖతర్నాక్ మీద ఓ రేంజ్ అంచనాలుండేవి.

అమ్మ రాజశేఖర్ కొరియోగ్రాఫర్‌గా టాప్ పొజిషన్లో ఉన్న టైంలోనే దర్శకుడిగా మారాడు. రణం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టాడు. అయితే ఆ వెంటనే మళ్లీ ఖతర్నాక్ అంటూ ఓ డిజాస్టర్ మూవీని ఇచ్చాడు. ఇది డిజాస్టర్ అంటే అమ్మ రాజశేఖర్ ఒప్పుకోడు. యావరేజ్ సినిమాని తన వాదాన్ని వినిపిస్తుంటాడు. అయితే అప్పుడు అమ్మ రాజశేఖర్, రవితేజ క్రేజీ కాంబినేషన్ మీదున్న అంచనాల్ని ఖతర్నాక్ ఏ మాత్రం అందుకోలేకపోయింది. అలా ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆ టైంలో చతికిలపడిపోయింది.

ఆ తరువాత అమ్మ రాజశేఖర్ హీరోగా ట్రై చేసినా, దర్శకత్వంలో సినిమాలు రిలీజ్ చేసినా కూడా అంతగా క్లిక్ కాలేదు. బిగ్ బాస్ షోలో అమ్మ రాజశేఖర్ రావడంతో మళ్లీ తెలుగు ఆడియెన్స్ నోళ్లలో నానుతూ వచ్చాడు. ఇక ఇప్పుడు అతను తన కొడుకుని హీరోగా పెట్టి తల అనే సినిమాను తీశాడు. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా తెలుగు మీడియాతో అమ్మ రాజశేఖర్ ముచ్చట్లు పెడుతూ అనేక విషయాల్ని పంచుకున్నాడు.

ఈ క్రమంలో ఖతర్నాక్ నాటి సంగతుల్ని పంచుకున్నాడు. రణం సినిమా టైంలో తనకు ఎలాంటి రిస్ట్రిక్షన్స్ ఉండేవి కావట. ఇన్ని రోజుల్లో తీయాలని ఏం ఉండేది కాదట. కానీ ఖతార్నాక్ టైంకి వచ్చే సరికి నిర్మాత ఎక్కడి నుంచో వడ్డీకి డబ్బులు తెచ్చుకోవడం, ఫాస్ట్ ఫాస్ట్‌గా సినిమా కావాలని అనేవాడట. దీంతో తనకు తెలియకుండానే సినిమాను ఎడిటింగ్ కూడా చేసేశారట. తాను ఓ వైపు షూటింగ్ చేస్తుంటే.. తనకు తెలియకుండానే తన కో డైరెక్టర్ డబ్బులకు ఆశపడి తనకు ద్రోహం చేశాడని వాపోయాడు. ప్రసాద్ ల్యాబ్‌లో తాను ఏడుస్తూ ఉండేవాడ్నని, సినిమా బాగానే వచ్చిందంటూ రవితేజ ఓదార్చేవాడట. ఫస్ట్ హాఫ్‌లో ఉన్న మ్యూజిక్కే సెకండాఫ్‌లో పెట్టి.. ఇష్టమొచ్చినట్టుగా ఎడిట్ చేసి రిలీజ్ చేశారని అమ్మ రాజశేఖర్ చెప్పాడు. అదే సినిమాను తాను ఎడిట్ చేసి టీవీల్లో వదిలానని, దానికి మంచి రెస్పాన్స్ వచ్చిందంటూ అమ్మ రాజశేఖర్ తెలిపాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,